జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 22 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



- ఆర్ఎస్ఎస్ సంస్థ చీఫ్ మోహన్ భగవత్
- ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది.
- సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారు
- "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు
- కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది".

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!



- నరేంద్ర మోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ముర్ము సంతకం
- దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది
- మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది



## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన



## ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

- ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్
- ఇన్‌సైడ్ స్టోరీ ఇదేనా?
- హాట్ టాపిక్‌గా ప్రియాంకా గాంధీతో పీకే భేటీ
- నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనే ప్రధాన చర్చ
- ఇండియా కూటమిలో జన్ సురాజ్ చేరుతుందనే అంచనాలు

## అన్నదాతకు అండగా యాప్‌లు

- ఒక్క క్లిక్‌తో సమస్త సమాచారం చేతిలోనే
- రైతులు కోసం రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- అందులో పాడి పశువుల పెంపకం, వినూత్న పంటల గురించి వివరణ
- అవగాహన ఉంటే మంచి ఫలితాలు




**అమరావతి**

కొత్త పుంతలు తొక్కుతున్న టెక్నాలజీని రైతులు అందుకోలేక పోతున్నారు. వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంతో ఏళ్లుగా అవస్థలు పడుతున్నారు. వారి కోసమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్నాయి. ఫోన్‌లో ప్లేస్టోర్‌కు వెళ్లి క్లిక్ చేస్తే చాలు సమస్త సమాచారం చేతిలో ఉంచే యాప్‌లు ఎన్నో ఉన్నాయి. వాటిని వినియోగించుకుంటే మీ సాగు లాభదాయకమే. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పాడి పంటలు' యూట్యూబ్ ఛానల్ ఉంది. దీనిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వీడియోలు అప్‌లోడ్ చేస్తారు. ఇంక వ్యవసాయ, - మిగతా3లో



## టీడీపీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీళ్లే

- ప్రకటించిన సీఎం చంద్రబాబు
- 25 లోక్ సభ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులతో పాటు ప్రధాన కార్యదర్శులను అధిష్టానం
- జిల్లా అధ్యక్షుల్లో బీసీ వర్గానికి చెందిన వారు 8 మంది, మైనార్టీ నుంచి ఒకరు, ఓసీ నుంచి 11 మంది, ఎస్సీ నుంచి నలుగురు, ఎస్టీ నుంచి ఒకరు

**అమరావతి**

తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల జాబితాను ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు ఆదివారం ఖరారు చేశారు. వివిధ సామాజిక సమీకరణాలు, సామర్థ్యం, సీనియారిటీ, విధేయత, అనుభవం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ఎంపిక చేశారు.

## మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు

- రాష్ట్ర బడ్జెట్‌ను మించడంపై మంత్రులు ఆందోళనద.. మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించింది
- ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయి
- ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైంది
- కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ



## యోగి ట్రీట్మెంట్ కావాలి

- సత్యకుమార్ షాకింగ్ కామెంట్స్
- తాను పుట్టినా, చనిపోయినా బీజేపీలోనే ఉంటా..
- వైసీపీ రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ.. దానిని పూర్తిగా తొలగించాలి
- తమ ప్రభుత్వంలో పిల్లలకు హెల్త్ డిజిటల్ రికార్డు మెయింటైన్ చేస్తున్నాం
- సర్వే చేసి అవసరమైన వాళ్లకు ట్రీట్మెంట్ అందిస్తాం



**కాకినాడ**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పినట్లు ఏపీలో యోగి ఆదిత్యనాథ్ ట్రీట్మెంట్ కావాలని చెప్పుకొచ్చారు. వైసీపీ రాష్ట్రానికి క్యాన్సర్ గడ్డ.. దానిని పూర్తిగా తొలగించాలని విమర్శించారు. రాజమండ్రి గోరక్షణపేట సెంటర్‌లో భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ, భారీ బహిరంగ సభ ఆదివారం జరిగింది.

ఈ సభలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, - మిగతా3లో




## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

- 'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'
- "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది
- అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి
- ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్తిత్వం, గౌరవంపై ఆందోళన లేదు
- అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది

## నువ్వే కావాలి!.. మళ్లీ రావాలి..!!

- కోట్లాది మంది మదిలో జగన్
- ప్రజాదరణ ఏమాత్రం తగ్గని నాయకుడు
- మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకల్లో నేతలు
- రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జగన్ పుట్టిన రోజు వేడుకలు
- వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న నాయకులు
- బెంగుళూరులో క్రికెట్ ఆడి చాటుకున్న అభిమానం



**అమరావతి**

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం వైఎస్సార్‌సీపీ నేతలు, జగన్ అభిమానులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లి లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం లో జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనం తలరాతలు మార్చే గొప్ప పాలన అందించిన గొప్ప - మిగతా3లో

# నువ్వే కావాలి!.. మళ్లీ రావాలి..!!

-మొదటిపేజీ తరువాయి

నాయకులు వైయస్ జగన్. అందుకే పార్టీ ఓడిపోయినా ఆయనకు ఏమాత్రం ప్రజాదరణ తగ్గలేదని స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడి జన్మదిన వేడుకలు తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకష్ణారెడ్డి దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన నివాళులర్పించిన అనంతరం ఈ వేడుకలను ప్రారంభించారు. పార్టీ నాయకులతో కలిసి భారీ కేకును కట్ చేశారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. వేడుకల అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సజ్జల రామకష్ణారెడ్డి ప్రారంభించారు. కోట్లాది మంది తెలుగుప్రజల ఆరాధ్య నాయకులు, జననేత వైయస్ జగన్ జన్మదిన వేడుకలు పార్టీకి పండగ రోజు. కార్యకర్తలు కాలర్ ఎగరేసి చెప్పుకునే గొప్ప లక్షణాలున్న నాయకుడాయన. ఆయన వందేళ్లపాటు ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజలకే కాకుండా దేశ ప్రజలకు సేవ చేసే భాగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను. తమ పాలన ద్వారా జనం తలరాతలు మార్చే పాలన అందించిన గొప్ప నాయకుల్లో దివంగత్ వైయస్సార్ గారి తర్వాత వైస్ జగన్ గారే గుర్తుకొస్తారు. కూటమి ఏడాదిన్నర పాలన చూసిన తర్వాత తాము ఏం కోల్పోయామో రాష్ట్ర ప్రజలు గుర్తించారు. ఐదు దశాబ్దాల్లో జరగాల్సిన అభివద్దిని ఐదేళ్లలో చేసి చూపించారు కాబట్టే పార్టీ ఓడిపోయినా ఆయనకు ప్రజాదరణ ఏమాత్రం తగ్గలేదు. తన పాలనలో నిస్వార్థంగా సేవలందించిన ఫలితమే ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ప్రజల సమస్యలే అజెండాగా పాలన అందించారు. ప్రతి కుటుంబం తన కుటుంబంగా భావించి అందరూ బాగుండాలని కోరుకున్నారు కాబట్టే జయాపజయాలతో సంబంధం లేకుండా ఆయన్ను ప్రజలు ఆరాధిస్తున్నారు. పార్టీ ఏర్పాటు చేసిన నాటి నుంచి ఎన్నో అవరోధాలు, ఓటములు పలకరించినా చెక్కుచెదరని చిరునవ్వుతో ప్రజల ఆకాంక్షల సాధనే ఎజెండాగా వైయస్ జగన్ గారి నాయకత్వంలో వైయస్ఆర్‌సీపీ పోరాటాల చేస్తూ వస్తోంది. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూడలేదు. అధికారం ఇచ్చిన ప్రజల కోసం బాధ్యతగా పనిచేసి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపించిన నాయకులు దేశంలో వైయస్ తప్ప ఇంకొకరు ఉండరని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. చేసేదే చెప్తాం.. చెప్పినవన్నీ చేస్తా అనేలా ముందుకుసాగారు. చెప్పినవే కాకుండా ఎన్నో చెప్పని హామీలు కూడా తన పాలనలో అమలు చేసి చూపించారు. పార్టీని క్రమశిక్షణతో నడుపుతూ వస్తున్నారు. అందుకే వైయస్ఆర్‌సీపీ ఏ కార్యక్రమం చేపట్టినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. వచ్చే ఎన్నికల నాటికి పునర్విభజన తర్వాత రాష్ట్రానికి 225 సీట్లు వస్తాయి. అప్పుడు 200లకు పైగా సీట్లు గెలిచి మళ్లీ అధికారాన్ని చేపట్టి నేడు తిరోగమనంలోకి వెళ్తున్న రాష్ట్రాన్ని మళ్లీ ముందుకు తీసుకుపోతారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, కల్పలతారెడ్డి, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పార్టీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జల్లా సుదర్శన్‌రెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గౌతంరెడ్డి, పార్టీ బూత్ కమిటీ విభాగం అధ్యక్షుడు కొండమడుగుల సుధాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, పార్టీ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్‌రెడ్డి, పార్టీ నాయకులు పుత్తా ప్రతాప్‌రెడ్డి, షేక్ ఆసిఫ్, గాదిరాజు సుబ్బరాజు, హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ అనుబంధ విభాగాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**బెంగళూరులో..**

వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం బెంగళూరులో ఘనమైన వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ ఐటీ వింగ్ %-% బెంగళూరు ఆధ్వర్యంలో ఐఖీ గిఐ%చీ%ఎ ఉఅ ్%చీ-%3 పేరుతో క్రికెట్ టోర్నమెంట్ శనివారం ఉదయం బెంగళూరు నగరంలోని చేతన్ క్రికెట్ గ్రౌండ్స్ వద్ద ఘనంగా ప్రారంభించారు. గత రెండు సీజన్ల మాదిరిగానే ఈసారి కూడా భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్‌కు పార్టీ శ్రేణులు, అభిమానుల నుంచి విశేష స్పందన లభించింది. వైయస్ఆర్‌సీపీ ప్రస్తుతం అధికారంలో లేకున్నా, జననేత వైయస్ జగన్‌పై ఉన్న అపారమైన అభిమానంతో వందలాది మంది ఐటీ వింగ్ సభ్యులు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరిపారు. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ శ్రేణుల్లో ఐక్యతను మరింత బలోపేతం చేయడంతో పాటు, యువతలో రాజకీయ చైతన్యం పెంచే దిశగా అడుగులు వేస్తున్నామని ఐటీ వింగ్ నేతలు తెలిపారు. బెంగళూరు వైయస్ఆర్‌సీపీ ఐటీ వింగ్ సభ్యుల సమిష్టి నేతత్వంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత క్రమబద్ధంగా, ఘనంగా నిర్వహిస్తున్నామని వారు చెప్పారు.

# పార్టీ, ప్రభుత్వంపై దృష్టి

**విజయవాడ :** డిప్యూటీ సీఎంగా, పలు శాఖలకు మంత్రిగా బాధ్యత నిర్వహిస్తూ..మరోవైపు జనసేన పార్టీ అధినేతగా..తన మార్క్ డెసిషన్స్ తీసుకుంటున్నారు పవన్ కల్యాణ్. ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత జనసేన పార్టీని గ్రౌండ్ లెవల్‌లో మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎన్నికల్లో సాధించిన అఖండ విజయాన్ని కేవలం అధికారానికే పరిమితం చేయకుండా, పార్టీ క్యాడర్‌ను గ్రౌండ్ నుంచి పటిష్టం చేసి..తిరుగులేని శక్తిగా మార్చాలన్న వ్యూహంతో ఉన్నారటఈ క్రమంలోనే ఈ నెల 22న మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో భారీ స్థాయిలో ఒక కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. ఈ మీటింగ్‌లో ఇటీవల నామినేటెడ్ పదవులు పొందిన నేతలకు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఇప్పటికే పవన్ కల్యాణ్ ఫైవ్ మెన్ కమిటీ ప్రపోజల్ తెచ్చారు. తన నియోజకవర్గం పిఠాపురం నుంచే ఐదుగురు సభ్యుల టీమ్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నారు. 22న పార్టీ కీలక సమావేశం ఉన్న నేపథ్యంలో..పవన్ ఎమ్మెల్యేలతో వన్ టు వన్ భేటీ అవడం ఆసక్తికరంగా మారింది. తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ ఒక్కొక్కరితో ప్రత్యేకంగా భేటీ అయి వివిధ అంశాలపై డిస్కస్ చేశారు.ఇప్పటివరకు నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ వివరాలు, నియోజకవర్గంలో ఉన్న సమస్యలతో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు.ఎమ్మెల్యేలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశించారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని సూచించారు. కూటమి పార్టీలు టీడీపీ, బీజేపీ నేతలతో కలుపుకుని పోవాలని డైరెక్షన్స్ ఇచ్చారట. సేమ్‌టైమ్ పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని చెప్పారట. కూటమిలోనే ఉంటూ సొంతంగా మరింత బలపడేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారట పవన్.అధికారంలోకి వచ్చి 18 నెలలు అయిపోవడంతో..పార్టీ నిర్మాణంపై కాన్సన్‌ట్రేట్ చేయాలని భావిస్తున్నారట పవన్ కల్యాణ్. రాబోయే ఎన్నికల నాటికి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్యాడర్, లీడర్ల బలోపేతం..ఎక్కడికక్కడ స్ట్రాంగ్ లీడర్లు..సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే కార్యకర్తలను తయారు చేసుకోవాలని ఫిక్స్ అయిపోయారట. జనసేన బలమైన ప్రాంతీయ పార్టీగా నిలదొక్కుకునేలా వ్యూహాలు,



యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారట.అందులో భాగంగా నామినేటెడ్ పదవులు పొందిన నేతలతో భేటీ..ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మీటింగ్ పెడుతున్నారని అంటున్నారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో క్యాడర్, లీడర్లకు శిక్షణా తరగతులు కూడా నిర్వహించే ఆలోచనలో కూడా ఉన్నారు. ఏదైనా బిజీ షెడ్యూల్‌లో కూడా పవన్ పార్టీ కోసం టైమ్ కేటాయిస్తుండటంతో..జనసేన కార్యకర్తలు ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.

సంఘ్ తరహాలో...

జనసేన ద్వారా పది కాలాలపాటు రాజకీయం చేయాలని భావిస్తున్నారు పవన్ కళ్యాణ్. అందుకే అధికారం కోసం గట్టిగానే పోరాటం చేశారు. దాదాపు 10 ఏళ్లు పోరాడారు. ఎన్నెన్నో కష్టాలను అధిగమించారు. మరెన్నో అవమానాలు తట్టుకొని పార్టీని నడపగలిగారు. అయితే ఇప్పుడు వచ్చిన అధికారం మూలంగా మరింత బాధ్యతగా వ్యవహరించాలని భావిస్తున్నారు. తాను ఒక్కడినే కాదు.. తన పార్టీ ద్వారా పదవులు అందుకున్న వారంతా అంతే బాధ్యతగా ఉండాలని అనుకుంటున్నారు. వారితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దిశ నిర్దేశం చేయాలనుకుంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే బిజెపిని ఫాలో అయినట్టు కనిపిస్తున్నారు.బిజెపి నిర్మాణం ఒక పద్ధతి ప్రకారం ఉంటుంది. మిగతా రాజకీయ పార్టీలకు భిన్నంగా ఉంటుంది. అక్కడ ప్రతి ఒక్కరూ పార్టీని ప్రేమిస్తారు. అందుకు తగ్గట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అక్కడ వ్యక్తిగత ఆరాధన ఉంటుంది కానీ.. పార్టీ కంటూ ఒక లైన్ దాటి ఎవరు వ్యవహరించరు. అటల్ బిహారీ వాజ్పేయి నేతృత్వంలో బిజెపి సుదీర్ఘకాలం అడుగులు వేసింది. ఇప్పుడు నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు సాగుతోంది. పరిస్థితులకు అనుగుణంగా బిజెపి ముందడుగు వేస్తోంది. ఆ పార్టీని నమ్మి, ఆ పార్టీ సిద్ధాంతాలతో అడుగులు వేసే క్రమంలో? పటిష్టమైన పార్టీ శ్రేణులతో అదే స్థాయికి చేరుకుంది బిజెపి. ఇప్పుడు కూడా జనసేన విషయంలో అటువంటి వ్యవస్థను కోరుకుంటున్నారు పవన్ కళ్యాణ్. పార్టీని నమ్ముకుని పదవులు కోరుకోవడం తప్పులేదు కానీ.. అదే పదవులను బాధ్యతగా నిర్వర్తించి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలి అన్నది పవన్ కళ్యాణ్ సూచన. అందుకే పార్టీ నుంచి పదవులు పొందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు, నామినేటెడ్ పదవులు దక్కించుకున్న వారితో పవన్ సమావేశం కానున్నారు. నిజంగా పవన్ గొప్ప విషయాన్ని చెప్పనున్నారన్నమాట.

# బహిష్కరణ వెనుక వ్యూహం

**కడప :** అడ్మినిస్ట్రేషన్ విషయంలో చంద్రబాబు ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో చెప్పక్కర్లేదు. వ్యవస్థ తన పని తాను చేసుకుపోవాలి..అంతా సిస్టమ్ ప్రకారం జరగాలని కోరుకునే నేత. అలాంటి చంద్రబాబు ఈ సారి ఏపీలో పవర్‌లోకి వచ్చాక..అంతా సెట్‌రైట్ చేసే ప్రయత్నం చేస్తున్నారట. రౌడీయిజం, గూండాయిజం, గంజాయి బ్యాచ్ అరాచకాలు, దందాలు, సెటిల్‌మెంట్లకు చెక్ పెట్టే స్కెచ్ వేస్తున్నారు. ఈ క్రమంలోనే మొన్న కలెక్టర్ల సదస్సులో శాంతి భద్రతలపై సమీక్షించారు సీఎం చంద్రబాబు.రౌడీ షీటర్లపై ఉక్కుపాదం మోపేందుకు ఏ మాత్రం వెనకాడొద్దని ఆదేశించారు. వింటే విన్నారు. గతం గతః అని సెట్‌రైట్ అయితే ఓకే. కాదు కూడదంటే..ఎవర్ని వదిలిపెట్టొద్దని.. నోటోరియస్ రౌడీషీటర్లను అవసరమతే రాష్ట్ర బహిష్కరణ చేయాలని చంద్రబాబు పోలీస్ అధికారులకు సూచించారు. అయితే సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్లాన్ ఆఫ్ యాక్షన్ రెడీ చేసే పనిలో ఉన్నారట పోలీస్ అధికారులు. ఏపీలో దాదాపు 9 వేల మంది రౌడీ షీటర్లు ఉండగా..అందులో ఎక్కువ మంది పట్టణాల్లోనే ఉంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యల చుట్టూ చర్చ జరుగుతోంది. రౌడీ షీటర్లను రాష్ట్రం నుంచి రౌడీల బహిష్కరించడం సాధ్యమేనా అన్న డిస్కషన్ మొదలైంది. కత్తిపోట్లు, హత్యాయత్నం, వేధింపుల కేసులు 'ం' కేటగిరీలో ఉండగా.. ః-కేటగిరిలో వరుస దొంగతనాలు, మద్యం, డ్రగ్స్ రాకెట్లు, గ్యాంగ్ దాడులు ఉన్నాయి. ఇక అ-కేటగిరిలోడ్రగ్స్ స్మగ్లింగ్, అక్రమ బియ్యం సప్లై చేసే నేరస్తులు ఉన్నారు. రౌడీ షీటర్లలో ఎక్కువ మంది పొలిటికల్ లీడర్లు, మద్యం వ్యాపారులు ఉన్నట్లు కూడా అంచనాలు ఉన్నాయి. దాదాపు 15వందల మంది వరకు కరుగుడట్టిన నేరస్తులు ఉన్నారని పోలీసులు ఐటెండిపై చేశారట.ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి జిల్లాల్లో రిపీటెడ్‌గా నేరాలు చేసే వారిపై పీడీ యాక్ట్ పెట్టేందుకు కూడా రెడీ అవుతోందట పోలీస్ శాఖ. రౌడీలు అనే వారు రాష్ట్రంలో ఉండేందుకు వీల్లేదంటున్నారు సీఎం చంద్రబాబు. అవసరమైతే నోటోరియస్ రౌడీలను రాష్ట్రం నుంచి పంపించేందుకు కూడా వెనుకాడొద్దని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే రాష్ట్ర బహిష్కరణ చేయాలని ఆర్డర్స్ పాస్ చేశారు. జిల్లాలో ప్రొఫెషనల్ రౌడీలను గుర్తించి వార్నింగ్ ఇచ్చి..వినకపోతే పీడీ యాక్ట్ పెట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. శాంతిభద్రతల విషయంలో జీరో టాలరెన్స్, లా అండ్ ఆర్డర్ విషయంలో సీరియస్‌గానే ఉంటామన్నారు.అయితే ప్రజా ఉద్యమాలు చేసిన లీడర్లపై పలు కేసులు ఉండటం..కొందరు రాజకీయ నేతలపై కూడా రౌడీషీట్లు నమోదై ఉండటంతో..ఏపీ సీఎం వ్యాఖ్యలు.. రౌడీషీటర్ల బహిష్కరణ అంశం చర్చకు దారితీస్తోంది. పలు పార్టీలతో సంబంధం ఉన్నోళ్లు, రాజకీయ ప్రేరేపిత కేసులతో సతమతం అవుతున్న వారిని కావాలని ఇంకా ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరగొచ్చన్న టాక్ మొదలైంది. తమ మాట వినని రౌడీషీటర్లను రాష్ట్రం నుంచి బహిష్కరిస్తే పరిస్థితి ఏంటన్న క్వశ్చన్ రేజ్ అవుతుంది.సేమ్‌టైమ్ రౌడీషీటర్లలో చాలామందికి ఏదో ఒక పార్టీలోని కీలక నేతలతో సంబంధాలు ఉన్నాయన్నది ఓపెన్ సీక్రెట్. అప్పుడు అధికార పార్టీకి అనుకూలంగా ఉండేవారిని సేవ్ చేసి..ప్రతిపక్ష పార్టీ సానుభూతిపరులను రాష్ట్ర బహిష్కరణ చేసే అవకాశాలు లేకపోలేదంటూ డౌట్స్ వ్యక్తం చేస్తున్నారు. అదే కనుక జరిగితే..రౌడీ షీటర్ల బహిష్కరణ అంశం పొలిటికల్ కాంట్రవర్సీకి..రాజకీయ రచ్చకు దారి తీయడం పక్కా అన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏపీ సర్కార్ రౌడీ షీటర్లను బహిష్కరిస్తుందా.? రాష్ట్రం నుంచి ఎంత కాలం బహిష్కరించే అవకాశం ఉంటుంది.? రౌడీషీటర్ల బహిష్కరణ ప్రభుత్వ డెసిషనా? న్యాయస్థానాల నిర్ణయమేనా? అనేది వేచి చూడాలి.

## అన్నదాతకు అండగా యాప్‌లు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యాన పంటలతో లాభాలు ఆర్జించే వ్యక్తుల విజయగాథలు ఉంటాయి. అందులో పాడి పశువుల పెంపకం, కొత్త కొత్త పంటల గురించి వివరిస్తారు.

డిజిటల్ పరిజ్ఞానంపై శిక్షణ: 'స్కిల్ అప్ చిత్తూరు' కార్యక్రమం కింద రైతులకు డిజిటల్ పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తున్నారు. ప్రతి ఆర్ఎస్‌కే ఇన్‌ఛార్జి 30 మంది రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అలానే వివిధ యాప్‌లు, వెబ్‌సైట్లు, యూట్యూబ్ ఛానళ్ల గురించి వివరిస్తున్నారు. గూగుల్ పే, ఫోన్ పే, తదితర యూపీఐ లావాదేవీల గురించి కూడా తెలియజేస్తున్నారు.

**నా పంటలో సమస్తం**

వ్యవసాయ, ఉద్యాన పంటల సమస్త సమాచారం 'నా పంట'లో ఉంటుంది. యాప్‌లోకి వెళ్లి ఏ పంటపై క్లిక్‌చేస్తే దాని సంరక్షణ పూర్తి వివరాలు వస్తాయి. అలానే వివిధ రాష్ట్రాల మార్కెట్లలో ధరలు తెలుసుకోవచ్చు. ఇంక ఇందులో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల డీలర్ల పేర్లు, ఫోన్ నంబర్లు ఉంటాయి. పంట నిల్వలకు గోదాములు, పరికరాలు అద్దెకు ఇచ్చే వారి సమాచారం కూడా తెలుసుకోవచ్చు. అలానే రైతులు సైతం పరికరాలు అద్దెకు ఇవ్వొచ్చు.

ఎన్‌పీఎస్ఎస్ యాప్: కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఐసీఏఆర్- ఎన్ఆర్ఐపీఎం ఈ ఎన్‌పీఎస్ఎస్ యాప్‌ను రూపొందించింది. ఇది ఏఐ ఆధారితంగా పనిచేస్తుంది. తెలుగులో అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు. ఇంక చీడపీడల నివారణ కోసం ప్రత్యేకంగా తయారు చేశారు. అలానే రైతులు క్రిమి సంహారక మందులు ఏ సమయంలో ఎంత మోతాదులో వినియోగించాలో తెలుసుకోవచ్చు.

అగ్రి సెంట్రల్ యాప్: పంట తెగుళ్ల ఫొటో తీస్తే చీడపీడలను గుర్తించి పరిష్కారానికి ఏం చేయాలో చెబుతుంది. మార్కెట్లో పంట ధరల వివరాలు, ముందురోజుతో పోలిస్తే తగ్గిందా పెరిగిందా అనేది తెలియజేస్తుంది. మీ ప్రాంతంలో వాతావరణం, 15 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ పథకాలు, తాజా వ్యవసాయ వార్తలు తెలుసుకోవచ్చు. ఈ యాప్?లో తెలుగు, తమిళంలో సమాచారం ఉంటుంది.

## యోగి ట్రీట్మెంట్ కావాలి

-మొదటిపేజీ తరువాయి

రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, కందుల దుర్గేశ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. కొందరు వ్యవస్థలో లొసుగులను ఉపయోగించి పనిచేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ మాజీ మంత్రులు తనపై పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని ధ్వజమెత్తారు.

తాను పుట్టినా, చనిపోయినా బీజేపీలోనే ఉంటానని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల విషయంలో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అరెస్టు చేస్తామని... ఆ పార్టీ నేతలు అంటున్నారని ఎప్పుడో కాదు, ఇప్పుడు కోర్టుకి వెళ్లి అరెస్టు చేయించవచ్చు కదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో పిల్లలకు హెల్త్ డిజిటల్ రికార్డు మెయింటైన్ చేస్తున్నామని వివరించారు. సర్వే చేసి అవసరమైన వాళ్లకు ట్రీట్మెంట్ అందిస్తామని తెలిపారు. కోర్టులకు వెళ్లి మొట్టికాయలు తిన్నా వైసీపీ నాయకుల్లో మార్పు రాదని విమర్శించారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు అంతులేని అవినీతికి పాల్పడ్డారని ఆక్షేపించారు మంత్రి సత్యకుమార్ యాదవ్. 2014లో చంద్రబాబు, మోదీ సారథ్యంలో ఏపీ అభివృద్ధి చెందిందని.. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ఏపీలో ఆర్థిక విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో అభివృద్ధి చేస్తుంటే వైసీపీ నేతలు బైక్ ర్యాలీలు, సంతకాల పేరుతో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోటి సంతకాల పేరిట జగన్ అండ్ కో డ్రామా చేస్తున్నారని విమర్శలు చేశారు. చంద్రబాబు ఆశించిన విధంగా నవ్యాంధ్రప్రదేశ్ సాధ్యమవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

**వాజ్‌పేయి నిబద్ధత భవిష్యత్తు తరాలకు ఆదర్శం: మంత్రి కందుల దుర్గేశ్**

మాజీ ప్రధాని వాజ్‌పేయికు రాజకీయాల పట్ల ఉన్న నిబద్ధత భవిష్యత్తు తరాలకు ఆదర్శమని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ వ్యాఖ్యానించారు. వాజ్‌పేయి స్వశక్తితో ప్రధాని అయ్యారని తెలిపారు. దేశప్రజలంతా ఇష్టపడే వ్యక్తి వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. రాజకీయాలు అంటే సేవ చేయటమేనని నిరూపించారని కొనియాడారు. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల నాయకత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు.

## దువ్వాడ... ఇప్పుడు బోరుగడ్డ


**గుంటూరు :** లేట్‌గా అయినా లేటెస్ట్‌గా" అనే డైలాగ్ సినిమాల్లో వినడానికి బాగుంటుంది. కానీ రాజకీయాల్లో మాత్రం ఆలస్యం అంటే భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. ముఖ్యంగా వైసీపీ రాజకీయాల విషయంలో ఈ మాట మరింతగా వినిపిస్తోంది. ఇప్పటి రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. సోషల్ మీడియా యుగంలో ప్రతి క్షణం కీలకమైంది. ఏ అంశం వచ్చినా వెంటనే స్పందించాలి, స్పష్టత ఇవ్వాలి. కానీ వైసీపీ ఇంకా పాత తరహా రాజకీయాలకే పరిమితమైందన్న విమర్శలు పెరుగుతున్నాయిప్రజలకు అన్నీ తెలుసు, కాలమే అన్నీ తేలుస్తుంది అన్న భావనతో ముందుకు వెళ్లడం ఇక పనిచేయదని చాలామంది అంటున్నారు. ఏ విషయం అయినా జనాలకు పదే పదే వివరించాల్సిన అవసరం ఉందని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న విధానం సరైనదని ఆయన అనుచరులే కాదు, రాజకీయ ప్రత్యర్థులూ ఒప్పుకుంటారు. ఒకసారి చెప్పితే కొద్దిమందికే చేరుతుంది, అదే విషయాన్ని పదిసార్లు, వందసార్లు చెప్పితే అందరికీ చేరుతుందన్నది చంద్రబాబు మార్క్‌గా చెబుతారు. ఆయన మాట్లాడేది ఇప్పటికే విన్నవారి కోసం కాదు, వినని వారి కోసం అన్న మాట రాజకీయ వర్గాల్లో ప్రసిద్ధి చెందింది. అయితే ఈ తరహా కమ్యూనికేషన్ స్ట్రాటజీ వైసీపీకి ఇంకా పూర్తిగా అలవడలేదని అంటున్నారు.

నిర్ణయాలు తీసుకోవడంలోనూ వైసీపీ ఆలస్యం చేస్తోందన్న అసంతృప్తి పార్టీ లోపలే ఉంది. టీడీపీపై ఏదైనా విమర్శ వచ్చినా ఆ పార్టీ వెంటనే స్పందిస్తుందన్న అభిప్రాయం ఉంది. కానీ వైసీపీ మాత్రం చాలాసార్లు మౌనం పాటించి, చివరకు నష్టపోయిందని కొందరు నేతలే బహిరంగంగా చెబుతున్నారు. ఇలా సైలెంట్‌గా ఉండటం వల్ల ఆరోపణలే నిజాలుగా మారిపోయాయని, దాని వల్ల పార్టీకి ఇమేజ్ డ్యామేజ్ జరిగిందని ఇప్పుడు గ్రహిస్తున్నారట.బోరుగడ్డ అనిల్ కుమార్ వ్యవహారం ఇందుకు ఉదాహరణగా చెబుతున్నారు. ఆయన తాను వైసీపీ వ్యక్తిననేలా ప్రవర్తిస్తూ సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యర్థి నేతలను తీవ్రంగా టార్గెట్ చేసిన పోస్టులు ఉన్నప్పటికీ, అప్పట్లో పార్టీ స్పందించలేదన్న విమర్శలు వచ్చాయి. చాలా ఆలస్యంగా "అతనికి పార్టీతో సంబంధం లేదు" అని వైసీపీ ప్రకటన ఇవ్వడం వల్ల అప్పటికే నెగిటివిటీ పార్టీకి అంటుకుపోయిందని చర్చ సాగుతోంది.ఇలాగే శ్రీకాకుళం జిల్లాకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ విషయంలోనూ పార్టీ ఆలస్యంగానే చర్యలు తీసుకుందని అంటున్నారు. ఆయన వ్యక్తిగత వ్యవహారాలు వివాదంగా మారినా, చాలా కాలం పాటు స్పందించలేదన్న విమర్శ ఉంది. సస్పెండ్ చేసినప్పటికీ, ఇప్పటికీ ఆయన తాను పార్టీ నేతనే అన్నట్లుగా వ్యవహరించడం వల్ల ప్రత్యర్థులు వైసీపీనే టార్గెట్ చేస్తున్నారట. ఈ నేపథ్యంలో దువ్వాడ వ్యవహారంపై మరో స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని పార్టీ ఆలోచనలో ఉందని సమాచారం. మొత్తంగా చూస్తే, "మాకు సంబంధం లేదు" అని చెప్పాల్సిన జాబితా వైసీపీకి చాలా పెద్దదిగా మారుతోందన్న సెటైర్లు వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఆలస్యం ఎంత ప్రమాదకరమో ఇప్పుడు అయినా పార్టీ గ్రహిస్తుందా? అన్న ప్రశ్న మాత్రం మిగిలే ఉంది.

## సమరానికి సై..

**ఏలూరు :** గోదావరి జిల్లాల్లో సంక్రాతి పండుగ సందడి అప్పుడే మొదలైంది. పందెం రాయుళ్లు కోడి పందాలకు సిద్దం అవుతున్నారు. ఈ సారి కోట్లలో పందాలు జరగడం ఖాయం అనే వాదన బలంగా వినిపిస్తుంది. ఎక్కడ ఎలా బరులు ఏర్పాటు చెయ్యాలి. ఎవరు ఎవరు సిండికేట్ గా ఉండాలి, వీఐపీలు, పందెం కాసే వారికి ఎలాంటి మర్యాదలు చెయ్యాలి, పందాలు నిర్వహణ ఎలా జరపాలనే అంశాలపై పక్కా ప్రణాళిక సిద్దం చేసుకుంటున్నారు. పందెం రాయుళ్లను ఆకట్టుకునేందుకు వినూత్న ప్రయోగాలు, బహుమతులు ఏర్పాటు చేస్తున్నారు.పశ్చిమగోదావరి జిల్లాలో జరిగే కోడిపందాలుకు తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, రాయలసీమ, తో పాటు కొంతమంది ఇతర దేశాల నుండి అధిక సంఖ్యలో వస్తుంటారు. ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ ఫుల్ జోష్ మీద ఉంటాదని అంచనా వేస్తున్నారు. పందాలు కోసం కోడి పుంజులను రెడీ చేస్తున్నారు. సంవత్సరం నుండి మకాంలలో పందెం పుంజులను బలిష్టంగా తయారుచేస్తున్నారు. బాదం, జీడిపప్పు, కోడిగుడ్డు, వేట మాంసం, ఆకుకూరలు వేసి బలంగా మేపుతున్నారు.

# వైయస్ జగన్ బర్త్‌డే సంబరాలు పురుషోత్తపట్నంలో అభిమానుల సందడి







**ఎటపాక,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీగా తరలివచ్చిన అభిమానుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. రెండేళ్ల కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు అండగా నిలిచి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని లెక్కచేయకుండా సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి ఆర్థిక సహాయం అందించిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు పోర్టులు, పది ఫిషింగ్ హార్బర్లు తీసుకువచ్చిన ఘనత కూడా వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. అలాగే పదివేలకుపైగా సచివాలయాలు, 11 వేలకుపైగా రైతు భరోసా కేంద్రాలు, 45 వేలకుపైగా ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణ వంటి కార్యక్రమాల ద్వారా గ్రామ, వార్డు స్థాయిలో పరిపాలనను బలోపేతం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ద ఆదినారాయణ,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి, కుందురు రామిరెడ్డి, భోగాల వీరారెడ్డి, సారెడ్డి శ్రీనివాసరెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, అన్నెం వంశీక ృషా?రెడ్డి, చందా చంద్రశేఖర్ రెడ్డి, బారెడ్డి నరేందర్ రెడ్డి, సిలివేరు వీరభద్రయ్య, సిలివేరు శేఖర్, అన్నెం లక్ష్మి, ఆకుల సత్యనారాయణ, ప్రగళ్ల రమేష్, సుబ్బమ్మ, ముహూర్తాల నాగమణి, కర? లక్ష్మి, దామెర్ల శ్రీనివాస్, ఓరుగంటి రాజా, దామెర్ల బబ్లు తదితరులు పాల్గొన్నారు.

## గౌరీదేవిపేటలో ఉత్సాహంగా పల్స్ పోలియో కార్యక్రమం

–చిన్నారులకు స్వయంగా చుక్కలు వేసిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు



**ఎటపాక,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే తరాలను పోలియో రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ఎటపాక మండలంలో ఆదివారం ఉత్సాహంగా కొనసాగింది. మండలంలోని గౌరీదేవిపేట పంచాయతీ పరిధిలో గల గౌరీదేవిపేట కాలనీ, గన్నేరు కొయ్యపాడు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కేంద్రాలను వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు సందర్శించారు. ఈ సందర్భంగా గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ దేవినాగ్, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, వీఆర్వో కన్నమ్మలతో కలిసి చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "నిండైన జీవితానికి రెండు చుక్కలే రక్షణ" అని పేర్కొన్నారు. చిన్న వయస్సులో వేసే ఈ రెండు చుక్కలు జీవితాంతం పిల్లలను పోలియో వ్యాధి నుంచి కాపాడుతాయని తెలిపారు. పోలియో మహమ్మారిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో క ృషి చేస్తోందని, ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు బాధ్యతగా పాల్గొనాలని ఆయన కోరారు. ఐదేళ్లలోపు వయస్సున్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాల్లోనూ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు సమన్వయంతో పనిచేస్తూ నూటికి నూరు శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ ప్రభాకర్...



**అనంతసాగరం డిసెంబర్ 21,ప్రజా జ్యోతి న్యూస్:** అనంతసాగరం మండలం మినగల్లు ప ంచాయతీ లక్కరాజుపల్లి గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి, యూనిట్ ఇంచార్జ్ కమ్మ ప్రభాకర్ నాయుడు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు సచివాలయం సిబ్బంది అంగనవాడి సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు..

## వైఎస్.జగన్మోహన్రెడ్డిది ప్రజల ముంగిటకే పాలన తెచ్చిన ఘనత




**ప్యాపిలి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పటికీ ప్రజల ముంగిటకే పరిపాలనను తీసుకొచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్రెడ్డి సాధించారని వైసిపినాయకులు పేర్కొన్నారు. ప్యాపిలి వైస్సార్సీపీ కార్యాలయం నందు మాజీ సీఎం వైఎస్. జగన్మోహన్రెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకుని వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆదివారం రోజు ఏర్పాటు చేసిన కేక్ ను నేతలతో కలిసి కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమహా నేత వైఎస్. రాజశేఖర్రెడ్డి తనయుడుగా తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పటికీ తండ్రి అడుగు జాడల్లో పరిపాలనను అందించి దేశానికి ఆదర్శంగా నిలిచేలా పథకాలను అందించి ప్రజల మన్ననలను చూరగొన్నారన్నారు. నాలుగు సార్లు సీఎంగా పని చేసిన చంద్రబాబు నాయుడు అసాధ్యమన్న పనులను వైఎస్. జగన్మో హన్రెడ్డి చేసి చూపించి ప్రజలకు సుపరిపాల నను అందిం చారని కొనియాడా రు. నేడు ప్రజలంతా తమ కుటుంబంలో సభ్యుడి జన్మదినంఅన్న రీతిలో వైఎస్. జగన్ జన్మ దిన వేడుకలు ఘనంగా ఏర్పాటు చేశాం అని పేర్కొన్నారు. మరోమారు వైఎస్. జగన్ మో హన్రెడ్డి సీఎం కావాలన్నది ప్రజ ల ఆకాంక్ష అని అంకిత భావంతో తామంతా పని చేసి ప్రజల ఆకా ంక్షను నెరవేరుస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలోమెట్టు వెంకటేశ్వర రెడ్డి,పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బొర్రా మల్లిఖార్జున రెడ్డి, గడ్డం భువనేశ్వర్ రెడ్డి ,బోరెడ్డి కృషా? రెడ్డి, బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రీనివాస రెడ్డి, రాజా మురళీ కృష?, బోరెడ్డి రఘునాథ్ రెడ్డి, సర్పంచ్ రంగస్వామి, బూశెట్టి సుంకయ్య, మస్తాన్ ఖాన్, బషీర్, ప్రేమసాగర్ రెడ్డి, కొండయ్య, జింకల అంజి, ఇమాముద్దీన్, మద్దిలేటి, పాండు, అలేబాదు ప్రవీణ్,కలచట్ల బాలంజినేయులు, రామమూర్తి, అరికేచర్ల నాగరాజు, మన్నెపు బాలరంగయ్య,డైలీ జయరాముడు, నాగరాజు, పెద్దయ్య, శివ ఎంపీటీసీ నాయుడు, మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో ఉద్రిక్తత





**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 21 :** చింతకొమ్మదిన్నె ఇందిరానగర్ లో నిన్న మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేశారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక వైసీపీ నాయకులు, పార్టీ అభిమాని సంఘాలు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీసేలా ఇటువంటి చర్యలు చేయడం తగదని వారు విమర్శించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తూ, ఫ్లెక్సీలను చించిన వారిని గుర్తించే దిశగా విచారణ ప్రారంభించారు. ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## క్రిస్మస్ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేత



**డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి) :** ఎమ్మిగనూరు మండలం, గువ్వల దొడ్డి గ్రామానికి చెందిన వీరేష్ విష జ్వరంతో కో మా లోకి వెళ్లి మూడు సంవత్సరాలు మంచం మీద ఉండి ఇబ్బందులు పడుతుండడంతో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన మానవతావాదులు అందించిన ఆర్థిక సహాయమును ఆదివారం వీరేష్ భార్య ఆరోగ్యమ్మకు క్రిస్మస్ సందర్భంగా ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. మంచానికి పరిమితమైన వీరేష్ కు రూ.15 వేలు పింఛన్ మంజూరు చేసి ఈ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న, నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, ఎం.బి. యోరూషలేము చర్చి జాయింట్ సెక్రెటరీ అడ్వకేట్ మద్రి హిజికియా, ఎం.బి. సీయోను చర్చి సంఘ పెద్ద కొమ్మినేని భోజరాజు, గువ్వలదొడ్డి సురేష్, ముస్లిం మైనార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం చంద్రబాబు తోనే సాధ్యం కదిరికోట ఆదెన్న



**డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి) :** రాష్ట్రంలోని 25 పార్లమెంటరీ నియోజకవర్గాలకు నూతన అధ్యక్షులను ప్రకటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర?యంలో సామాజిక న్యాయానికి, మహిళా సాధికారతకు పట్టం కట్టారని ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న పేర్కొన్నారు. ఆదివారం జిల్లా అధ్యక్షుల నియామకం జాబితాను విడుదల చేయడంతో ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ మరోసారి బడుగు బలహీన వర్గాల పక్షపాతిగా, మహిళా సాధికారతకు అగ్రస్థానం కల్పించి నిరూపించుకుందన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్ష పదవుల్లో బీసీలకు 8, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, ముస్లిం మైనార్టీలకు 1 చొప్పున కేటాయించి అణగారిన వర్గాలకు రాజకీయ సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కిందన్నారు. ముఖ్యంగా 5 గురు మహిళలను జిల్లా అధ్యక్షులుగా నియమించడం ద్వారా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించడంలో టిడిపి ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు. కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గానికి బోయ (వాల్మీకి) సామాజిక వర్గానికి చెందిన గుడిసె క ృష?మ్మను నియమించడంతో బడుగుల పార్టీగా చంద్రబాబు తన నిబద్ధతను చాటుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## గన్నవరంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

### –చిన్నారుల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ లక్ష్యం: బొల్లా పుల్లయ్య

### –పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ క ృషి చేయాలి

**ఎటపాక,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి):** దేశ భవిష్యత్తు చిన్నారుల ఆరోగ్యంపైనే ఆధారపడి ఉందని, వారిని ఆరోగ్యంగా ఉంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీడీపీ ఎటపాక మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం ఎటపాక మండలం గన్నవరం ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్‌లో నిర్వహించిన 'పల్స్ పోలియో' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ, పోలియో వంటి ప్రమాదకర వ్యాధులను తరిమికొట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. చిన్న వయసులోనే చుక్కల మందు వేయించడం ద్వారా పిల్లలను శాశ్వత వైకల్యం నుండి కాపాడుకోవచ్చని సూచించారు. పోలియో రహిత భారతదేశ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు క ృషి చేస్తున్న వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ టీచర్ల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మారుమూల ప్రాంతాల్లో సైతం ఏ ఒక్క చిన్నారి చుక్కల మందుకు దూరం కాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



స్థానిక నాయకులు,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో దూరం చేయటం కోసమే ఫల్స్ పోలియో కార్యక్రమం

### టీడీపీ పట్టణ అధ్యక్షుడు : కొంగనపల్లి మధు



**ప్యాపిలి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ సంపూర? పోలియో నిర్మూలన లక్ష్యంగా ఆదివారం జరుగుతున్న కార్యక్రమానికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిఆదేశాల ప్రకారండోన్ నియోజకవర్గ ప్యాపిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు మధు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోలియో రహిత ఉండాలని ముఖ్య ఉద్దేశంతో పోలియో నిర్మూలనలో కీలక మైన పల్స్ పోలియో ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రామ్ 1995 లో ప్రారంభించడం జరిగిందన్నారు. దీనితో భారతదేశం పోలియోపై పోరాటంలో ఒక ముఖ్యమైన అడుగు ముందుకు వేసింది అన్నారు . 1994 అక్టోబర్ 2 న (గాంధీ జయంతి) ఢిల్లీలో జరిగిన మొదటి పెద్ద ఎత్తున టీకా ప్రచారం జాతీయ పల్స్ పోలియో ప్రచారానికి కారణం అన్నారు..తరువాత "దో బూంద్ జిందగీ కి (జీవితంలో రెండు చుక్కలు) అనే నినాదం భారతదేశం పోలియోను నిర్మూలించడానికి చేస్తున్న ప్రయత్నాలకు పర్యాయపదంగా మారింది అన్నారు . కావున 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి అన్నారు.మన దేశం ను పోలియో రహిత దేశంగామనం చూడాలి అంటే తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలి అన్నారు.

## వైసిపి భారీ ర్యాలీ



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,డిసెంబర్ 21:** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా కుక్కునూరు మండల వైసీపీ కన్వీనర్ తాండ్ర రాజేష్ ఆధ్వర్యంలో లంకాలపల్లి నుంచి కుక్కునూరు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు హాజరయ్యారు.ఈ సందరరేగా బాలరాజు మాట్లాడుతూ,వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వాలంటీర్ల ద్వారా ఇళ్ల వద్దకే వచ్చేయని,ప్రజలు కోరుకున్న పాలన అందించిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పేరు చరిత్రలో నిలిచిపోయిందని బాలరాజు గుర్తు చేశారు.రానున్న రోజుల్లో కుక్కునూరు మండలంలో తాండ్ర రాజేష్ కు అండగా నిలిచి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం జగన్ పుట్టినరోజు సందరరేగా కేక్ కట్ చేసి భోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తాండ రాజేష్,రావి వినోద్,సోషల్ మీడియా కన్వీనర్ చంటి నాయుడు,ముప్పాల సత్యనారాయణ,రాయి సత్యనారాయణ,బిక్కసాని ఉమేష్ బాబు,కొమ్ము వీరబాబు,కుచ్చర్లపాటి నరసింహారాజు,కృష? ంరాజు, మారపాక రాము,అలాగేఅలాగే పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



**దువ్వూరు, డిసెంబరు 21 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో మూడు రోడ్ల కూడలి వద్ద ఆదివారం మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు దువ్వూరు వైస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ డిసిసి చైర్మన్ ఇరంగం రెడ్డి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు.భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఇరంగం రెడ్డి శంకర్ రెడ్డి, సర్పంచ్ చెంద్రాయుడు,ఉప సర్పంచ్ కొట్టె మురళీ, గుడిపాడు ఎంపీటీసీ గోపిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, వివి స్వామి,నారుపల్లె అంకిరెడ్డి, బొంతపల్లె వెంకట సుబ్బారెడ్డి,తుమ్మల మస్తాన్ రెడ్డి, మూలపల్లె వాహబ్, చిరాకి బాష, జెర్రీ నడిపి ఓబయ్య, జెర్రీ శ్రీను, అమీర్, లాయర్ ఇమాం మరియు మండల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసిన - ఎమ్మెల్యే పుట్టా






**దువ్వూరు,డిసెంబరు 21( ప్రజా జ్యోతి )** ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు నియోజకవర్గం నందలి ప్రతి శ్మశాన వాటికను అభివృద్ధి చెయ్యటమే నా ప్రధమ కర్తవ్యం అంటూ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు టెంకాయ కొట్టి భూమి పూజ చేశారు.దువ్వూరు మండల కేంద్రంలో ఆరు లక్షల రూపాయల నిధులతో మంజూరు అయినా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు, అలాగే చింతకుంట పంచాయతీ నందలి అరుంధతి నగర్ ఎస్ కాలనీ నందు ఇరవై లక్షల రూపాయల నిధులతో మంజూరు అయినా నూతన స్మశాన వాటిక నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దువ్వూరు ప్రజలు కోరిన వెంటనే బస్సు సౌకర్యం మరియు బస్సు స్టాండ్ ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేసిన్నారు. అలాగే మహిళలు మరియు వృద్దులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అడిగిన వెంటనే పబ్లిక్ టాయిలెట్స్ కొరకు నిధులు మంజూరు చేయటం జరిగింది. దువ్వూరు మండల అభివృద్ధి కొరకు తాను ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే దువ్వూరు పట్టణ ప్రజలు తమ కృతజ్ఞతలు తెలిపి, శాలువా కప్పి గజమాలతో సత్కరించటం జరిగింది.ఈ సందర్భంగా అరుంధతి నగర్ ఎస్సి కాలనీ నందలి ప్రజలు పలు సమస్యలు విన్నపించుకోగా,సంబంధిత అధికారులకు ఆదేశించి తక్షణ పరిష్కారం చూపాలని తెలియజేసినారు.గ్రామ ప్రజలు అడిగిన వెంటనే దేవాలయ నిర్మాణానికి ఇరభై లక్షల రూపాయల నిధుల మంజూరు కొరకు సిఫారసు లేఖను ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణా రెడ్డి, దువ్వూరు పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు, ఎంపీడీఓ సుబ్బారెడ్డి,ఏపీఓ లక్ష్మి నారాయణ మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి శూన్యం...అప్పులే ధ్యేయం.

### కూటమి ప్రభుత్వంపై మాజీ ఎంపీ తలారి రంగయ్య ఫైర్.

### ప్రజలే నా బలం,ఓడినా గెలిచినా ప్రజలతో ఉంటా....రంగయ్య.





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి).:** కళ్యాణదుర్గం పరిధిలోని వేపులపర్తి గ్రామంలో వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ,కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన కూటమి ప్రభుత్వంపై స్థానిక ఎమ్మెల్యే తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ. పరిపాలన అనేది గంగిగోవు పాలు లాగా స్వఛరేగా ఉండాలి కానీ,కక్షసాధింపులతో నిండి ఉండకూడదు, అని హితవు పలికారు.గతంలో తాము అధికారంలో ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేశామని,కానీ కూటమి ప్రభుత్వం కేవలం అప్పులు చేయడం తప్ప రాష్ట్రానికి చేసిన మేలు ఏమీ లేదని తెలుపుతూ,ఎమ్మెల్యే తీరుపై విమర్శలు కురిపిస్తూ స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి పనుల తీరును ప్రస్తావిస్తూ,చెల్లికి మళ్లీ మళ్లీ పెళ్లి చేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు.ఇప్పుడు వేస్తున్న రోడ్లు కొత్తవేమీ కావని,అవి గతంలోనే ( ఎంజీఎన్ ఆర్ఇజిఎస్ ) నిధుల కింద మంజూరైనవని గుర్తు చేశారు.పోలీస్ శాఖకు హెచ్చరిక వైసీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని రంగయ్య హెచ్చరించారు.డీఎస్పీ తప్పులు చేస్తే శిక్షించండి ,అంతేకానీ రాజకీయ ఒత్తిళ్లతో అక్రమ కేసులు బనాయిస్తే సహించబోం అని స్పష్టం చేశారు.అలాగే టీడీపీ నాయకులు వాస్తవాలను గ్రహించి,నిజాయితీతో కూడిన రాజకీయాలు చేయాలని హితవు పలికారు.ప్రజలే నా బలం,ఓడినా గెలిచినా తాను ప్రజలతోనే ఉంటానని,గతంలో తనను ఎంపీగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.వైసీపీ కార్యకర్తలు,సామాన్య ప్రజలే తన బలమని,జగనన్న ఆశయాల కోసం నిరంతరం పోరాడుతామని ఈ సందరరేగా తలారి రంగయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో వైసీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొని జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మన దేశం లో పోలియో లేకుండా చేయగలిగాం.

### దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి.



**పాలకొల్లు.ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 21.** పల్స్ పోలియో కార్యక్రమం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విస్కృతంగా చేపట్టడం వలన పోలియో మన దేశంలో పూర్తి గా లేకుండా చేయగలిగామని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. పోడూరు మండలం కవిటం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన పోలియో బూత్ వద్ద అయిదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలను ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణతో కలిసి వేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ దేశం లో పోలియో లేకపోయినా 5 సం లు లోపు పిల్లలు అందరి కి పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రక్క దేశాలలో పోలియో వ్యాధి ఛాయలు ఉండటం వలన పల్స్ పోలియో కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న పోలియో బూత్ లు లో 5 సం లు లోపు పిల్లలు తల్లితండ్రులు పోలియో చుక్కలు వేయించుకోవాలని అదే విధం గా సిబ్బంది ఈరోజు పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి 100 శాతం వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.వి ప్రసాద్, వైద్యాధికారి డా శ్రీ వాసవి, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ సర్పంచ్ చుట్టుగుళ్ల పూరి?మ , టీడీపీ మండల అధ్యక్షులు రుద్రరాజు రమేష్ రాజు టీడీపీ అధ్యక్షులు గుబ్బల అప్పన్న స్వామి , కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఊడీగ శ్రీనివాస రావు జనసేన అధ్యక్షులు గందేటి సురేష్, బిజెపి అధ్యక్షులు మేడపాటి ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు మేడపాటి సుబ్రహ్మణ్య గంగాధర రెడ్డి తదితరులు ప్రాధమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వేడంగిలో విజయవంతంగా జరిగిన పల్స్ ఫోలియో



**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం డిసెంబర్ 21** పోడూరు మండలం వేడంగిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. శివాలయం సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో బూత్ వద్ద ఎంపిటిసి యర్రంశెట్టి నరసింహారావు దేవస్థానం చైర్మన్ రేకపల్లి శ్రీనివాసరావు అయిదేళ్ల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమం నూటికి నూరు శాతం విజయవంతంగా జరిగేలా చూడాలని ఎంపీటీసీ ఆరోగ్య సిబ్బందికి సూచించారు ఏఎన్ఎం వి జ్యోతి సి హెచ్ ఒ రాధిక ఆశా వర్కర్ ఏ లక్ష్మి కుమారి అంగన్వాడి జి పద్మ బి అమరమణి పాల్గొన్నారు.

## సాలూరు పట్టణంలోని KH స్కూల్‌లో పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

### చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసిన మంత్రి

### ప్రతి చిన్నారి ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం




**ప్రజాజ్యోతిన్యూస్,సాలూరుసాలూరు ఎ 21-12-2025 :** 0--5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందించాలన్ని ఆదేశాలుపార్వతీపురం మన్యం జిల్లాలో నేషనల్ ఇమ్మ్యూనైజేషన్ డే విజయవంతంగా నిర్వహణజిల్లావ్యాప్తంగా 905 పోలియో చుక్కల బూత్‌లు ఏర్పాటు42 మొబైల్ టీమ్స్, 19 ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా పిల్లల గుర్తింపుఇంటి ఇంటికి వెళ్లి పోలియో చుక్కల పంపిణీఒక్క చిన్నారి కూడా టీకా నుంచి తప్పిపోకుండా సమన్వయంతో పని చేయాలని అధికారులకు అదేశాలు

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**డోన్ ప్రజా జ్యోతి :** ప్రజా సంక్షేమ రథసారథి, అభివృద్ధి ప్రదాత, విద్య,వైద్య, రైతు, మహిళా సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మంచి చేయాలన్న నిబద్ధత ఉన్న నాయకుడు, ప్రజా నాయకుడు జననేత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందరరేగా, ప్రియతమ నాయకుడు రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు, డోన్ పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు జగనన్న జన్మదినం పురస్కరించుకొని వైసీపీ కార్యాలయం నందు బ్లడ్ బ్యాంక్ నిర 120 మందికి పైగా స్వఛరేదంగా బ్లడ్ డొనేట్ చేశారు. అనంతరం వైసీపీ నాయకులు కేక్ కటింగ్ చేశారు. పాత బస్టాండ్ శేషారెడ్డి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజశేఖర్ రెడ్డి, శ్రీరాములు, పోస్ట్ ప్రసాద్, రమణ, మల్లంపల్లి రామచంద్రుడు,రఫీ, కమలాపురం జయచంద్ర రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ కుమ్మరి రాజు, కౌన్సిలర్ నాగేంద్ర, మహీంద్రా నాయుడు, పెయింటర్ మాబు, భాస్కర్,సత్తి రాజశేఖర్, బాషా మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యం

- సంక్షేమ పాలనకు నూతన నిర్వచనం చూపిన నాయకుడు
- బడుగు , బలహీన వర్గాలకు ఆయన సేవలు మరువలేనివి
- నవరత్న పథకాలతో సామాజిక విప్లవానికి నాంది
- లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు చేరేలా అమలుచేసిన డిబీటి విధానం దేశానికే ఆదర్శం
- కూటమి వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజల గొంతుగా నిలిచిన మహా నేత
- వైకాపా రాష్ట్ర ( పార్లమెంట్ ) కార్యదర్శి దుంపల రామారావు
- తోలాపి గ్రామంలో ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలో
- అధిక సంఖ్యలో పాల్గొన్న నాయకులు , కార్యకర్తలు







**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన నాయకుడు వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు పొందూరు మండలం తోలాపి గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను వైకాపా రాష్ట్ర ( పార్లమెంట్ ) కా ర్యదర్శి , రాష్ట్ర కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ , కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణరావు ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న శ్రీ సత్యసాయి బాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి , కార్యకర్తలు ,నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం వ ృద్ధులకు పండ్లు , దుస్తులు పంపిణీ ,అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం దుంపల రామారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తన పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ,నవరత్న పథకాలు రాష్ట్రంలో సామాజిక విప్లవానికి నాంది పలికా యన్నారు. పేద ,బడుగు ,బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ప్రతీ ఒక్కరి ఆదర్శమ్మన్నారు. మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సంక్షేమ ఫలాలు చేరేలా చేసిన డిబీటి విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్య,వైద్యం , గ్రామీణ అభివ ృద్ధి పలు రంగాలలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అధికారంలో ఉన్నా ,ప్రతిపక్షం లో ఉన్నా ప్రజా క్షేమమే అతని లక్ష్యమని పేర్కొన్నారు. కూ టమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను , దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ ప్రజల గొంతుగా నిలుస్తున్న నాయకుడని కొనియాడారు. చంద్రబాబు నాయుడు తన ఆలోచిత,స్వార్థపూరిత నిర?యంతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేసేందుకు చేస్తున్న ప్రయత్నానికి అడ్డుకట్ట వేసి పేదవారికి వైద్య విద్య అందించేందుకు ఆయన అహర్నిషలు క ృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్. ఐ. ఓ దుంపల శ్యామల రావు , ఏ .ఎం.సి చైర్మెన్ బాదాన సునీల్ ,తవిటి రెడ్డి , పెనుబర్తి సర్పంచ్ ప్రతినిధి తమ్మినేని మురళీ కృష? , సర్పంచ్ బొడ్డేపల్లి రమణ , బాదాన కృష? , తమ్మినేని వాసు , గురుగుబెల్లి లక్ష్మణ రావు , పైడి నాగభూషణ , ఏ .ఎం.సి మాజీ డైరెక్టర్ సింగూరు తేజ , పైడి గంగాధర్ , వినయ్ , బలగాం రామినాయుడు , బాడాన వెంకట క ృష? ,పళ్ళ అచ్యుత రావు , పైడి రామక ృషా?రావు , పొన్నాడ సత్యం ,పప్పల సూర్యారావు , పొన్నాడ శ్రీనివాస రావు , గురుగుబెల్లి యువరాజు , దుంపల గోవింద రావు , తిర్లాన లోకనాథం , పప్పల క ృషా?రావు , బొడ్డేపల్లి వంశం,పప్పల సూర్యనారాయణ , పప్పల నీలారావు , దుంపల కృషా?రావు ,ఇలపండ రాజేంద్ర , తమ్మినేని అనంత్, బాడాన ఈశ్వర రావు ,తోలాపి ,కింతలి ,పిల్లల వలస , కనిమెట్ట ,ధర్మపురం ,మజ్జిల పేట ,లైదాం తో పాటు పలు గ్రామాలకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు,సర్పంచులు , ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్య ఉజ్వల భవిత:జయన్న

### కంప్యూటర్ శిక్షణ సెమిస్టర్ పరీక్షలు నిర్వహణ



**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ఉన్నత చదువుల తో పాటు మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవ రుచుకుని నూతన నైపుణ్యాల ను పెంపొందించుకోవడానికి నిరంతరం క ృషి చేయాలని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. పేద మధ్యతరగతి విద్యార్థులు సాంకేతిక విద్య వైపు అడుగులు వేస్తే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని తెలిపారు. సంస్థ ద్వారా కంప్యూటర్ శిక్షణ ను పూర్తి చేసుకున్న యాభై మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్ మరియు థియరీ సెమిస్టర్ పరీక్షలు గుత్తి బ్రాంచి డైరెక్టర్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.సాంకేతిక విద్య ను పూర్తి చేసుకున్న తర్వాత దానిని పునాదిగా చేసుకుని స్వయం ఉపాధి అవకాశాలు అందుకోవచ్చని తెలిపారు. డిగ్రీ,పిజి, డిప్లొమా విద్యార్థు లకు, మరియు నిరుద్యోగులకు గత ఇరవై సంవత్సరాలుగా కంప్యూటర్ శిక్షణ ను అంది స్తూ వాళ్ళ ను స్వయం ఉపాధి వైపు అడుగులు వేయిస్తూనే, తల్లి తండ్రులు లేని విద్యార్థుల కు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ తన వంతు సహాయంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు సంస్థ డైరెక్టర్ జయన్న తెలిపారు.

## ఘనంగా మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.



**ప్రజాజ్యోతి న్యూస్ రుద్రవరం డిసెంబర్ 21 :** రాష్ట్రమాజీ ముఖ్యమంత్రి పేదల పాలిట పెన్నిధి. సంక్షేమ సారధి. బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి జననేత.వైయస్ జగన్మోహన్ రెడ్డి53వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రం రుద్రవరంలోనిఅమ్మవారి శాల నాలుగు రోడ్ల కూడలిలో ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి ఆధ్వర్యంలోబాణసంచా లు పేల్చి. కేక్ కట్ చేసి. వైఎస్ఆర్సిపి నాయకులు ఒకరికి ఒకరు తినిపించుకుంటూసంబరాలు జరుపుకున్నారు. పుట్టినరోజు సంబరాలకురుద్రవరం మండలం ప్రతి గ్రామం నుంచి వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలఎంపీపీ మబ్బు బాలస్వామి. కొల్లం పుల్లయ్య టి లింగం దిన్నె హరి నారాయణ, జాకీర్ హుస్సేన్. నెంబర్ వన్ హుసేని. మాజీ జెడ్పిటిసి తెలుగు బాబు. బోయిలకుంట్ల చిన్న నాగన్న. అన్నలదాసు పెద్ద బాలన్న. ఆళ్లగడ్డ నియోజకవర్గం వైసీపీ ప్రచార విభాగ వింగు. నల్ల వాగుపల్లి ఖాదర్ బాషా కోటకొండ సర్పంచ్ వెంకటేష్. ఆలమూరు పాణ్యం చంద్ర, పాణ్యం నాగేష్. జయరాముడు. ప్రభాకర్కోఆప్షన్ నెంబర్ మదర్. చంద్రారెడ్డి. మాబు హుస్సేన్. నల్ల వాగుపల్లె సాహెబ్ హుస్సేన్ ( బస్సు) కొల్లం కేసి నర్సింహులు, శివరామయ్య,ఆవుల నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 21 :** ఆళ్లగడ్డ పట్టణంలోని ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో పల్స్ పోలియో పోలింగ్ డే సందర్భంగా చిన్నారులకు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పల్స్ పోలియో చుక్కలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల ప్రియా మాట్లాడుతూ ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేయిపించాలని తల్లిదండ్రులకు తెలిపారు.

## తుగ్గలి లో ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు



**తుగ్గలి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు తుగ్గలి లో ఘనంగా నిర్వహించారు . ఆదివారం వైస్సార్సీపీ తుగ్గలి వైఎస్ఆ ర్సిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం,శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చెరుకులపాడు రామ్మోహన్ రెడ్డి, అతను మోహన్ రెడ్డి, జుట్ట నగేష్ యాదవ్, కడమ కుంట్ల మరనాథ్ రెడ్డి,ఆధ్వ ర్యంలో కేక్ ను కట్ చేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలిపారు. తుగ్గలిలో చెన్నకేశవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వర్గీయ వైయస్సార్ విగ్రహానికి పూల మాలలు వేశారు, ఈ కార్యక్రమం లో సర్పంచ్ గౌరవ సలహాదారుడు హనుమంతు, మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప, తుగ్గలి ఎంపీటీసీ రాజు, వడ్డే వెంకటరాముడు, రామకొండ చంద్రశేఖర్ రెడ్డి, నారెళ్ళ సుధాకర్ రెడ్డి, అనసూరాల డాక్టర్ రంగారెడ్డి,ప్రతాప్ రెడ్డి, బొందిమడుగుల ఈ శ్వర్ రెడ్డి శభాష్ పురం రాఘవరెడ్డి, అమీనిబాద్ రామాంజనేయులు, రాతన సురేష్, కడమ కుంట్ల రాజశేఖర్, చెన్నంపల్లి జనార్దన్ రెడ్డి, కోతి కొండ ఈశ్వర్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా వైయస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణం మస్తాన్వలి దర్గా నందు వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్ గాదిలింగప్ప కుమారుడు ఎన్.గాదిలింగేశ్వర బాబు ( చిన్న బాబు) ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, కేక్ కటింగ్, వ ృద్ధులకు, అనాథల కు అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ చైర్మన్ భవాని,మాజీ మున్సిపల్ చైర్మన్ రామలింగప్ప, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు సుంకప్ప,వార్డు కౌన్సిలర్ కుమారి గారు, చాంద్, మార్కెట్ వెంకటేష్, మైనారిటీ నాయకులు మాబు,నూర్, యు.హనుమేష్,వసంత, మనోహర్ ( గుండు ), వైస్సార్సీపీ పట్టణ మైనారిటీ నాయకులు, ఎస్సీ ఎస్టీ నాయకులు,వార్డ్ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, జడ్పిటిసిలు, పట్టణ నాయకులు,మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నిండైన జీవితానికి రెండు చుక్కలే బలం - ఎమ్మెల్యే పుట్టా



**దువ్వూరు,డిసెంబరు 21 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోలియో కేంద్రంలో ఆదివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. చిన్నారుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమన్నారు. చిన్నారులను ఆప్యాయంగా పలకరించి వారికి స్వయంగా పోలియో చుక్కలు వేయటం జరిగింది. పోలియో మహమ్మారిని పూర్తిగా తరిమికొట్టడానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు (0-5 ఏళ్లు) తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పేర్కొన్నారు. పోలియో రహిత సమాజం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సంపూర? సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్, మండల వైద్యాధికారులు సురేష్, హేమలత,ఎంపీడీఓ సుబ్బారెడ్డి,డిప్యూటీ ఎంపీడీఓ హరిక ృష?,సర్పంచ్ చెంద్రాయుడు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపినేని రాంబాబు మరియు వైద్యశాఖ సిబ్బంది,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 21 :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వైయస్. జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆళ్లగడ్డలోని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు శ్రీ గంగుల బిజేంద్రారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మరియు గంగుల అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.

# సనాతన హైందవ ధర్మ సంస్కృతిని పరిరక్షించుకోవాలి

### శ్రీ దత్త సాయి పీఠాధిపతి శ్రీ శ్రీ అనఘనంద స్వామి పిలుపు.

### .గడప లోపల కులం,గడప దాటితే మనందరం హిందువులం,.




**డిసెంబర్.. 21..( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** సనాతన హైందవ ధర్మ సంస్క ృతిని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందని, గడప లోపల కులం,గడప దాటితే మనందరం హిందువులం, అనే హిందూ భావన బలపడాలని మన మునులు ఇచ్చిన వేద విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరు అందుపుచ్చుకొని మన ఇతిహాసాలు రామాయణం, భారతం, భగవద్గీత.. లను.. ప్రతి ఒక్కరూ చదివి,అవగాహన చేసుకుని,.. భావితరాలను తీర్చిదిద్దుటకు.. హిందూ సంఘటన కోసం.. దేశం, ధర్మం కోసం... హిందువులందరూ ముందుకు రావాలని... కామయ్యపాలెం శ్రీ దత్త సాయి పీఠాధిపతి శ్రీ శ్రీ అనఘా నంద స్వామీజీ పిలుపునిచ్చారు. నేడు జీలుగుమిల్లి మండలం దర్భ గూడెంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా సంఘ్ చాలక్ గద్ద మణుగు సత్యనారాయణ అధ్యక్షతన, “హిందూ ధర్మ సమ్మేళనం” కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసి స్వామీజీ మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా వక్త శ్రీమతి శారద మాట్లాడుతూ స్వధర్మం ఆచరణలో మాత ృమూర్తులు ముందుకు రావాలని తమ పిల్లలకు,సంస్క ృతి, సంప్రదాయాలు నేర్పించాలని సత్సంగల ద్వారా ధార్మిక చైతన్యాన్ని నింపాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ ప్రతినిధి సిహెచ్ పివి మూర్తి మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ శతాబ్ది సందర్భంగా..” పంచ్ పరివర్తన “ అనే ఐదు సూత్రాల కార్యక్రమాలతో సంఘ్ ప్రజల్లోకి వెళుతోందని, హిందూ సంఘటనయే ఆర్ఎస్ఎస్ యొక్క లక్ష్యమని నిరంతరం దేశభక్తి, క్రమశిక్షణ, జాతీయత, నైతికత, చాలా తప్పరు తనకు శ్రమిస్తున్న ఆర్ఎస్ఎస్ కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సభా ప్రాయంలో వివిధ కార్యక్రమాలు నిర్వహింప చేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల సూర్య



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని కే.వి.ఎస్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాంశాలలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందరరేగా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కోట్ల సూర్య మాట్లాడుతూ ప్రపంచాన్ని పోలియో రహితంగా మార్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో డిసెంబర్ 21 నుండి పల్స్ పోలియో కార్యక్రమం పున ప్రారంభం అయినది. 0,5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతిక్షణ్ చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈరోజు బూతు స్థాయిలో పోలియో చుక్కల కార్యక్రమం జరగగా, పిల్లల ఆరోగ్యం సమాజ భవిష్యత్తుకు పునాది అని ఎమ్మెల్యే పేర్కొంటూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి తల్లిదండ్రుడు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోట్ల సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య బ ృందం, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, కేశవయ్య గౌడ్, ఫణి రాజ్, రాఘవేంద్ర గౌడ్, మహ్మద్ రఫీ, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు.

## వైసీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన తలారి రంగయ్య.

## పెద్ద ఎత్తున పాల్గొన్న వైసీపీ శ్రేణులు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్.:** నేడు కళ్యాణ దుర్గం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ ,కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయ కర్త తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హా జరయ్యి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందరరేగా తలారి రంగయ్య మాట్లాడుతూ,వైఎస్ జగన్ ముఖ్యమ ంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని,పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని ఆయన గుర్తు చేశారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు,విద్యా,వైద్య రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులు చరిత్రలో నిలిచిపోతాయి. జన హ ృదయ నేతగా ఆయన అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారు,అని తలారి రంగయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కన్వీనర్లు,ఎంపీపీలు,జడ్పీటీసీలు, పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల సందడితో పార్టీ కార్యాలయం కోలాహలంగా మారడంతో వైసీపీ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

# గౌరీదేవిపేటలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

## -ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు వాటర్ బాటిళ్లు,మిఠాయిల పంపిణీ



**ఎటపాక,డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి ):** ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామ పంచా యతీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు, గ్రామ కమిటీ అధ్యక్షులు కొరకాసుల సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జగన్ జన్మదినాన్ని పురస్కరించుకుని సామాజిక సేవా ద ృక్పథంతో గౌరీదేవిపేటలోని ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లను మరియు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందరరేగా వెంకట రామారావు మాట్లాడుతూ.. పేదల పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలనే ఆకాంక్షతో ఈ చిన్నపాటి సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడూరు నవీన్ కుమార్,దారా రమేష్,దారా రవి,ఆకుల దయాకర్,వీర ప్రకాష్ ఎం. లక్ష్మణ రావు,తామరపల్లి ప్రదీప్ ములకలపల్లి విజయ్,ములకలపల్లి రమేష్,రామిశెట్టి వెంకన్న, కురుసం రాజశేఖర్,పల్లంటి తేజ, రాంప్రసాద్,దారా సూరిబాబు,దార భద్రం,ఎం.సాగర్, పార్టీ కార్యకర్తలు,జగన్ అభిమానులు పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# విజయవంతంగా ముగిసిన పల్స్ పోలియో కార్యక్రమం



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 21 :** రుద్రవరం మండల పరిధిలోని ఆలమూరు మరియు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఆలమూరు పి. హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ నాగ శ్రీజ రెడ్డి పర్యవేక్షణలో సుమారు 95 శాతం మంది పిల్లలకు, అలాగే నరసాపురం పి. హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ బాబు, డాక్టర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో 6 బూతుల ద్వారా సుమారు 98 శాతం మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేసినట్లు అధికారులు తెలిపారు. అనివార్య కారణాల వల్ల ఆదివారం చుక్కలు వేయించుకోలేకపోయిన చిన్నారుల కోసం సోమ, మంగళవారాల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి తిరిగి మిగిలిన వారికి కూడా చుక్కలు వేస్తారని, పిల్లల భవిష్యత్తు ద ృష్ట్యా పోలియో రహిత సమాజం కోసం 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పక టీకాలు వేయించాలని వైద్యులు కోరారు.

# లయన్స్ క్లబ్ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.

## కంటి చూపు లేకుంటే జీవితం అంధకారమే...

**ప్రజాజ్యోతిజిల్లా బ్యూరో. సుబ్బు :** పామిడి పట్టణంలోని స్థానిక భావసార క్షత్రియ కళ్యాణ మండపం నందు 21/12/25 (ఆదివారం) పామిడి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు , శంకర కంటి ఆసుపత్రి ( బెంగుళూరు ) కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజలి ,జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ తిరుపతి నాయుడు మాట్లాడుతూ కంటి సంరక్షణ కొరకు ముందు జాగ్రత్తలు మరియు నివారణ చర్యలు గురించి తెలియజేసారు. బ్యాక్టీరియా, వైరస్,ఫంగస్, సూక్ష్మ క్రిముల నుండి కళ్ళను రక్షించుకోవాలని తెలియజేశారు. కళ్ళు మన శరీరంలో చాలా సున్నితమైన అవయవాలు వాటిని చాలా జాగ్రత్తగా సంరక్షించుకోవాలన్నారు. పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కమిత్కర్ రఘువీర్, ప్రధాన కార్యదర్శి పత్రా శ్రీనివాసులు, జిల్లా చైర్ పర్సన్ జయరాం రావు శిక్షావలి మాట్లాడుతూ ..కళ్ళు మానవునికి దేవుడిచ్చిన అత్యంత బహుమతి అని అన్నారు. ఈ అందమైన ప్రపంచాన్ని చూపించే అవయవాలు కళ్ళు అన్నారు. కంటి చూపు బాగుంటే ఎవరి పనులు వారే చూసుకోగలరని వ్యాఖ్యా నించారు. కంటి వైద్య నిపుణులు డాక్టర్ అంజలి కంటి వైద్య శిబిరానికి వచ్చిన 120 మందిని పరీక్షించి అందులో 40 మందిని కంటి ఆపరేషన్ కు రెఫర్ చేశారు. ఈ శిబిరానికి వచ్చిన వారికి లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యా వర ణ రక్షణ కొరకు ప్రజలకు మొక్కలను పంపిణీ చేయడం జరి గినది .ఈ వైద్య శిబిరం నందు మానవ హక్కుల కమిషన్, పర్యావరణపరిరక్షణ దక్షణ భారత సెక్రటరీ ఆవుల ప్రసాద్, లయన్స్ క్లబ్ జిల్లా చైర్ పర్సన్స్ డాక్టర్ మురళీక ృష? డాక్టర్ శాంతి ప్రియ , క్లబ్ నిర్వాహకుడు ఆర్.ఎం.పి వైద్యులు గంగ శేఖర్, ఉప కార్యదర్శి ముందే శిక్షావలి మార్కెటింగ్ చైర్ పర్సన్ తూర్పింటి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పత్రా నరేష్ కుమార్, సర్వీస్ చైర్ పర్సన్ మహేష్, డైరెక్టర్స్ పత్ర రాకేష్, అమర్నాథ్ రెడ్డి శంకర కంటి ఆసుపత్రి ఆర్గనైజింగ్ మేనేజర్ శివ, శంకర హాస్పిటల్ సిబ్బంది మరియు లక్ష్మీ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# జగనన్న సంక్షేమ సారధి...అభివృద్ధి వారధి

## -ఘనంగా మాజీ సీయం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు


## -కేక్ కట్ చేసి సంబరాలు చేసిన వైఎస్సార్సీపీ నాయకులు

## -జిల్లా వైద్యశాలలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ



**ఆత్మకూరు డిసెంబర్ 21,ప్రజా జ్యోతి ప్రతినిధి :** జగనన్న సంక్షేమ పథకాలు, సంక్షేమ పాలన ప్రతి ఇంటికి అందించారని, ఆయనొక సంక్షేమ సారధి అని, అదే విధంగా రాష్ట్రానికి అవసరమైన అభివ ృద్ధిని చేపట్టారని, ఆయనొక అభివ ృద్ధి వారధి అని వైఎస్సార్సీపీ నాయకులు పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు తదితరులు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు అందించి సంబరాలు చేశారు.. అనంతరం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు ఆంద్రా సుబ్బారెడ్డి, ఇందూరు సురేంద్రరెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, నందా ఓబులేసు, చెరుకూరు కామాక్షయ్యనాయుడు, తోడేటి మణి, కల్పనా రెడ్డి, వెంగళరెడ్డి, కుందేళ్ల వినోద్, జీ బాల అంకయ్య, సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరెడ్డి, కేతా రవీంద్రరెడ్డి,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బుట్టా రేణుక సమక్షంలో పట్టణం నుండి భారీ చేరికలు మరియు 8వ వార్డు నుంచి 30 మంది యువత వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 21(ప్రజా జ్యోతి):** స్థానిక పట్టణంలో యువత భారీగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు!కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక సమక్షంలో ఎమ్మిగనూరు పట్టణ యువత భారీ ఎత్తున వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యంగా 8వ వార్డు నుంచి 30 మంది యువకులు పార్టీ కండువులు కప్పుకొని చేరారు. రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతాప్ , ఎమ్మిగనూరు నియోజకవర్గం యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్ గారి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలనలో యువతకు ఉపాధి, సంక్షేమాలు అందుతున్నాయని, శ్రీమతి బుట్టా రేణుక గారి సేవలు, కార్యకర్తలపై అభిమానం, ఎమ్మిగనూరు అభివ ృద్ధి, యువతకు విద్య-ఉపాధి కల్పనలో ఆమె నాయకత్వాన్ని బలపరుస్తామన్నారు. బుట్టా ప్రతాప్ గారి అడుగు జాడల్లో నడుస్తామని యువకులు స్పష్టం చేశారు. పార్టీలో చేరిన యువత 8వ వార్డు బండారి యోహాను,బండారి చక్రవర్తి, బండారి హనోకు,కదిరికోట ప్రేమ్ సాగర్, మద్రి చిన్న,అరుణ్ ,రాజు,అశోక్ ,సంజయ్,ఆనంద్ ,అక్షయ్,నాగరాజు ,కదిరికోటసురేష్, బొంబాయిరాజు, విజయ, రాత్నంబాబు, కదిరికోట నవీన్ బాబు, కదిరికోట వంశీ, మద్రి శేషు, బండారి చిన్నయ్య, మద్రి ఆనంద్, బండారి ఏసేపు, అరుణ్ కుమార్, జ్యోతి రాజ్, బండారి విజయ్, బండారి విక్టర్, బండారి సురేష్, బండారి విజయ్, రాజారావ్ లతో పాటు దాదాపుగా 200 మంది యువత పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేష్ అప్ప గారు, జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్. రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరూపాక్షి రెడ్డి, నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు కేఆర్ రామకోటేశ్వర్ రెడ్డి, ఎమ్మిగనూరు మండల యువజన విభాగం అధ్యక్షులు బి బస్సు రెడ్డి గారు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు.

## పోలియో చుక్కలు వేయిద్దాం,పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వ నిర్వహించిన పల్స్ పోలియో దినం కార్యక్రమంలో నేడు ఎనుములదొడ్డి పంచాయతీ రుద్రంపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రాలలో పోలియో దినం సందరరేగా టీడీపీ నాయకుల సమక్షంలో ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించడం జరిగింది. ఈ క్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ పోలియో దినం సందరరేగా ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఖచ్చితంగా రెండు చుక్కలు పోలియో వేయించాలని,తద్వారా అంగవైకల్యాన్ని మనం నిర్మూలించవచ్చు,మరియు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం నవ సమాజంలో ప్రతి ఒక్కరి భాధ్యత అని టీడీపీ సీనియర్ నాయకులు గంగన్న,రామాంజినేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,అంగన్వాడీ సిబ్బంది మహాదేవమ్మ,లక్ష్మీదేవి ఆశా వర్కర్లు సురేఖ,సుశీలమ్మ,టీడీపీ సీనియర్ నాయకులు గంగన్న రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.


# ధ్యానం ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలి

## - ఎమ్మెల్యే చిర్రి

## జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు,

## గ్రామ అధ్యక్షులు బందారు అనిల్ కుమార్.

## గూడెల్లి లక్ష్మీనారాయణ టిడిపి నాయకులు.



**డిసెంబర్..21( ప్రజాజ్యోతి )**జీలుగుమిల్లి ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెం గ్రామంలో శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో హార్ట్‌ఫుల్‌నెస్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధ్యానం మనసుకు ప్రశాంతతను అందించడమే కాకుండా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ధ్యానం ద్వారా వ్యక్తిగత జీవితం మాత్రమే కాక సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, గ్రామ అధ్యక్షులు బందారు అనిల్ కుమార్, జీలుగుమిల్లి సొసైటీ అధ్యక్షులు సరిపెల్లి సత్యనారాయణ రాజు, అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, కూటమి నాయకులు గూడెల్లి లక్ష్మీనారాయణ, గూడపాటి అరుణ్ కుమార్, బందారు ధనబాబు, టీడీపీ మండల అధ్యక్షులు పానుగంటి శ్రీనివాస్,తోట బాలు,వెల్నెస్ సెంటర్ కోఆర్డినేటర్ బద్దె ముత్యాలరావు, జోనల్ ఇంచార్జ్ అప్పారావు, వాలంటీర్లు రావుల సత్యనారాయణ, బద్దె వెంకటేశ్వరరావు,రావుల సర్వేశ్వరరావు, పేరం ఐతమ్మ రాజు, కుసినే రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తుగ్గలి ఎస్సై నరేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కూటమి నాయకులు



**తుగ్గలి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** తుగ్గలి పోలీస్ స్టేషన్ కు కొత్తగా వచ్చిన ఎస్సై నరేష్ ను కూటమి నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నెలకొని ఉన్న అసాంఘిక సమస్యలపై ద ృష్టి సాగించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుగ్గలి మండల నాయకులు చక్రాల లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, క ృష?య్య, జిల్లా కిషన్ మోర్చా కార్యదర్శి సురేంద్ర, బిజెపి యువ నాయకుడు రంగయ్య,మరియు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న జన్మదినోత్సవాలు అంగరంగ వైభవంగా: బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక గారి కార్యాలయంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు కార్యకర్తల కోలాహల నడుమ అత్యంత ఉత్సాహభరితంగా జరిగాయి.ఎమ్మిగనూరు పట్టణం/మండలం, గోనెగండ్ల మండలం, నందవరం మండలాల నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, సామాన్య ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణం స ృష్టించారు. "కార్యాలయం జగనన్న! జగనన్న నూరేళ్లు జీవించాలి!" అనే నినాదాలు అంబరాన్ని తాకాయి .మొదట బుట్టా రేణుక , శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు, శ్రీ బుట్టా ప్రతుల్ భారీ కేక్ కట్ చేసి సంబరాలు ప్రారంభించారు.బుట్టా రేణుక ఆధ్వర్యంలో కార్యక్రమం సాగింది. కేక్ కటింగ్ తర్వాత అందరూ "హ్యాపీ బర్త్‌డే టు యూ జగన్ అన్న!" అని నినదించి ఆనందం పంచుకున్నారు.అనంతరం రక్తదాన శిబిరం ప్రారంభమైంది. బుట్టా రేణుకమ్మ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ఔపచారికంగా ఘటించారు. జగనన్న సేవా మార్గాన్ని అనుసరించి ఎమ్మిగనూరు పట్టణం/మండలం, గోనెగండ్ల, నందవరం మండలాల నుంచి యువకులు, మహిళలు, వివిధ వర్గాల కార్యకర్తలు భారీగా రక్తదానం చేశారు. స్థానిక ఆసుపత్రులకు ఇది అమూల్య సహాయంగా మారింది.కార్యక్రమ ముగింపుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ మహానేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యకర్తలు "వై.ఎస్. జగన్ అన్న నాయకత్వం వ ృద్ధి చెందాలి! జగనన్న నూరేళ్లు జీవించాలి!" అని ఉత్సాహంగా నినదించారు.ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ, వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పరిపాలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంక్షేమ విప్లవాన్ని స ృష్టించింది – ప్రతి గ్రామం, వార్డుకు గ్రామ-వార్డు సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేసి 35 శాఖల సేవలను డోర్‌స్టెప్ వాలంటీర్ల ద్వారా అందించి ప్రజల సమస్యలను స్థానికంగా పరిష్కరించారు, కరోనా మహమ్మారి సమయంలో రాష్ట్రవ్యాప్త ఉచిత ఆక్సిజన్, మెడిసిన్లు, భోజనాలు, వ్యాక్సినేషన్‌లతో ప్రజలను కాపాడారు, ఆరోగ్యశ్రీని విస్తరించి 17 కొత్త మెడికల్ కళాశాలలు నిర్మించి ఉచిత చికిత్సలకు మార్గం సుగమం చేశారు,నవరత్నాల పథకాలు – అమ్మ ఒడి (మహిళలకు ఆర్థిక సహాయం), రైతు భరోసా (రైతులకు పంటల బీమా, రుణ మాఫీ), విద్యా దీవెన (విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్), చెయ్యూత (ఉద్యోగాలు), పెన్షన్ కనుక (వ ృద్ధులకు పెన్షన్లు), ఆసరా (అనాథలకు సహాయం), షాదీ తోఫా (వివాహ సహాయం), పేదలందారికి ఇల్లు (పేదలకు ఇళ్లు), ఇతర సంక్షేమ పథకాలతో మహిళలు, రైతులు, యువత, పేదలకు నేరుగా ప్రయోజనాలు అందించి అవినీతిని అరికట్టి ప్రజల హ ృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు.అలాగే పార్టీ శ్రేణులను ఉద్దేశించి శ్రీమతి బుట్టా రేణుక గారు మాట్లాడుతూ "మీరు పిలవగానే వచ్చి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసే నాయకులు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.జగనన్న ఆశీర్వాదంతో మీ కోరికలు నెరవేరాలని దేవుడు ఆశీస్సులు ప్రసదించాలి. మేము ఎల్లప్పుడూ మీ వెంట ఉంటామని, మీ ప్రేమ మా కుటుంబం ఎప్పటికీ మరచిపోదు. నా భర్త బుట్టా శివ నీలకంఠ సేవనే మార్గంగా ఎంచుకుని ప్రజలకు నిత్యం సేవ చేస్తూ మా అండగా నిలుస్తున్నారు" అని భావోద్వేగంగా తెలిపారు.శ్రీ బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ, "ఈ జన్మదినోత్సవాలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. జగనన్న ముఖ్యమంత్రి కాలంలో 'వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి పరిపాలన యువతకు ఉపాధి విప్లవాన్ని తీసుకొచ్చి భవిష్యత్తును మార్చేసింది – చైతన్య ఉద్యోగాలు, చెయ్యూత పథకాల ద్వారా లక్షలాది యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి నియామకాల వేగాన్ని పెంచారు, గ్రామ-వార్డు సచివాలయాలు, 2.5 లక్షల వాలంటీర్ల వ్యవస్థలో యువతకు స్థానిక స్థాయి ఉద్యోగాలు, నాయకత్వ అవకాశాలు స ృష్టించారు, ఉద్యోగ మేళాలు, అమరావతి విశ్వవిద్యాలయం, 17 మెడికల్ కళాశాలలతో విద్యా-ఉద్యోగ అవకాశాలు విస్తరించారు, %మీవీజు%లకు ప్రోత్సాహాలు, స్టార్టప్‌లకు రుణ సహాయాలు, యువ సామాజిక ఉత్తరాధికారుల పథకం, కరోనా సమయంలో కూడా ప్రత్యేక యువ ఉద్యోగ కేటాయింపులు చేసి యువ శక్తిని ప్రజా సేవలో, ఆర్థిక వ్యవస్థలో ఛేల్చి ఆంధ్రప్రదేశ్‌ను యువత రాజ్యంగా మార్చారు ఈ పాలన యువతకు నిజమైన అవకాశాలు, ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చి దేశ భవిష్యత్తును నిర్మించింది!.ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఐక్యత, జగనన్న పట్ల అచంచల అభిమానానికి ప్రతీకగా మారింది. పార్టీ జగనన్న నాయకత్వంలో మరింత బలపడి పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.



# భారతీయ జనతా పార్టీ మండల జనరల్ సెక్రెటరీ వీరంకి బాలు - ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం.

.పంచాయితీ సర్పంచ్ నూప వెంకటేశ్వరరావు.

. బిజెపి మండల కార్యదర్శి – లక్ష్మణ్



**డిసెంబర్ 21.. (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలియో చుక్కలు వేయించడం పిల్లల తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ అన్నారు. స్వర? వారి గూడెం పంచాయతీలోని పాములు వారి గూడెం లోని ఐటీడీఏ ప్రాథమిక పాఠశాలలో పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ నూప వెంకటేశ్వరరావు సమక్షంలో పాల్గొన్నారు. ప్రాణాంతకమైన వ్యాధుల నుండి బయటపడాలి అంటే ప్రాథమిక దశలోని సరి అయిన సమయంలో పోలియో చుక్కలు వేయించాలని ఆయన అన్నారు. ప్రభుత్వ భాగస్వామ్యంలో పిల్లల తల్లిదండ్రులు కూడా విధిగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 39 మంది పిల్లలను గుర్తించామని వారందరికీ పోలియో వేయించినట్లు చెప్పారు. అంగన్వాడి టీచర్ గుజ్జు సరస్వతి, ఆశా వర్కర్ ను పా వరలక్ష్మి, ఆయమ్మ సోయం వెంకటలక్ష్మి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా

పంచాయతీ ప్రెసెడెంట్ చిర్రి జగదాంబ.

.టౌన్ ప్రెసిడెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాస్.

.రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ ప్రేమ్ కుమార్.

.రాష్ట్ర ఆర్ టి ఏ సెక్రటరీ తగరం రాంబాబు.

.మండల ఆర్టిఏ అధ్యక్షులు గుమ్మల్ల దుర్గారావు.




**డిసెంబర్ 21.. (ప్రజాజ్యోతి/ జీలుగుమిల్లి )** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని జీలుగుమిల్లి పంచాయితీ ప్రెసిడెంట్ సిరి జగదాంబ ఆశాభావం వ్యక్తం చేశారు. జీలుగుమిల్లి సెంటర్లో జగనన్న పుట్టినరోజు వేడుకలలో పాల్గొని ఆమె మాట్లాడారు. జీలుగుమిల్లి గ్రామ కమిటీ అద్వర్యంలోపంచాయతీ ప్రెసెడెంట్ చిర్రి జగదాంబ ఉప సర్పంచ్ కుసుమ వెంకట్ , టౌన్ ప్రెసిడెంట్ చిట్టిబొమ్మ శ్రీనివాస్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కుమ్మరి నాగేంద్ర, మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యన్నారాయణ, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెక్రటరీ ప్రేమ్ కుమార్, రాష్ట్ర ఆర్ టి ఏ సెక్రటరీ తగరం రాంబాబు, జిల్లా యువజన కార్యదర్శి కొప్పుల ప్రసాద్, మండల ఆర్టిఏ అధ్యక్షులు గుమ్మల్ల దుర్గారావు,జీలుగుమిల్లి సోషల్ మీడియా కన్వినర్ బొంతు రవీంద్ర (జేమ్స్), మండల ప్రధాన కార్యదర్శి గంగుల రమేష్, గ్రామ కమిటీ సభ్యులుపోలుకొండ నరసింహ, సునీల్, వంశీ, కనకరాజు, సత్యం , సీతయ్య, సునీల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని జగన్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

# కుందిర్పి మండలంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు.

వైఎస్సార్ వివాహానికి పూలమాల వేసి అన్నదాన కార్యక్రమం చేపట్టిన వైసీపీ శ్రేణులు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** కుందుర్పి మండల కేంద్రంలో నేడు మన జనహ ృదయ నేత ప్రజా సంక్షేమం కోసమే పుట్టిన నేత దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి గారి కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను జరుపుకున్న మండల వైసీపీ నాయకులు,ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ క్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ,సమన్వయా కర్త,మాజీ పార్లమెంట్ సభ్యులు,డా.తలారి రంగయ్య ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్,సత్య నారాయణ శాస్త్రి ,మండల కన్వీనర్,కె.హనుమంత రాయుడు,గ్రామ సర్పంచ్ ,మారుతేశ్వరి రామ్మూర్తి,నాయకులు మాజీ సుదర్శన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు,వన్నూర్ రెడ్డి,ఎంపీపీ కమలమ్మ నాగరాజు,వైస్ ఎంపీపీ,బీమ్ రెడ్డి,ఎంపిటిసి డాక్టర్ ఈరన్న,సర్పంచులు,అత్తావుల్లా,వెంకటేష్,బొమ్మయ్య,ఉపాధ్యక్షులు, భీమప్ప,రాష్ట్ర బి సి సెల్,కార్యదర్శి,ఈ రాము,ఎస్సీ సెల్ తాలూకా కన్వీనర్,తిప్పేస్వామి,కుందుర్పి మండలం పంచాయతీ కన్వీనర్,మల్లి కార్జున,కురుబ సంఘం మండల అధ్యక్షులు,గౌరీ శ్రీ గోపాల్, మాజీ జడ్పీటీసీ సభ్యులు,రాజ్ గోపాల్,కో ఆఫ్ షన్,సభ్యులు,ముజీవుల్లా,మరియు పార్టీ వివిద అనుబంధ సంఘాల నాయుకులు,ప్రజా ప్రతినిధులు,సీనియర్ నాయుకులు,కార్యకర్తలు వైస్సార్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.



**డిసెంబర్.. 21( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి)** పోలవరం మండలం చేగొండిపల్లి , మామిడి గొంది గ్రామలలో ఆదివారం చేపట్టిన పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని ఐదు సం,, లోపు చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ జగదీశ్వరి మాట్లాడుతూ ఐదేళ్ల లోపు చిన్నారుల అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఒక్క పిల్లవాడికి కూడా పోలియో చుక్కలు మిస్ కాకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో, అంగన్వాడి సెంటర్లు ,బస్ స్టాండ్లు, ప్రధాన కూడలిలలో ప్రజలకు మరింత అందుబాటులో ఉండే విధంగా పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.రెండు పోలియో చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి భరోసా ఇస్తుందని అన్నారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి సమాజం నుంచి పోలియోను శాశ్వతంగా నిర్మూలించేందుకు సమష్టిగా క ృషి చేద్దామన్నారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించి భావితరాలకు పోలియో రహిత బంగారు భవిష్యత్తును అందిద్దామని సూచించారు . ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

ఎస్ ఐ: నాగార్జున



**ప్యాపిలి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి:** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ప్యాపిలిలో ఎస్సై నాగార్జున రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీషీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున మాట్లాడుతూ నేర ప్రవ ృత్తికి స్వస్తి పలికి, సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించరాదని హెచ్చరించారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే, చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఎటువంటి నేరాలకు పాల్పడకుండా సాధారణ జీవితం గడపాలని సూచించారు.

# వైఎస్ జగన్ పేరు వింటే సంక్షేమమే గుర్తొస్తుంది' : కొల్లూరి రాంబాబు




**డిసెంబర్ 21 : (ప్రజాజ్యోతి /జీలుగుమిల్లి ) :** వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జీలుగుమిల్లి మండలం దరగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాఘవరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్ పేరు వింటే సంక్షేమం గుర్తుకు వస్తుందని, పల్లెల గడప పులకరించిపోతుందని అన్నారు. పట్టణాల ముంగిట అభివ ృద్ధి పలకరించిన నాయకుడు ఆయనేనని కొనియాడారు.గ్రామ, వార్డు సచివాలయాల స ృష్టికర్తగా, అభివ ృద్ధిని పరుగులు పెట్టించిన నాయకుడిగా వైఎస్ జగన్ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. సంక్షేమాన్ని గడపదాకా తీసుకొచ్చిన పేదింటి ముద్దుబిడ్డగా, విద్యార్థులకు ముద్దుల మావయ్యగా, అవ్వాతాతలకు అండగా నిలిచిన మనవడిగా ప్రజల హ ృదయాల్లో ఆయన స్థానం సంపాదించుకున్నారని అన్నారు. అక్కచెల్లెమ్మలు మెచ్చిన నిండు సోదరుడు, రైతన్నలకు ఆత్మబంధువు వైఎస్ జగన్ అని ప్రశంసించారు. తెలుగునేల గర్వించదగ్గ నేతల్లో ఒకరుగా, అత్యధిక అభిమానుల ఫాలోయింగ్ ఉన్న నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ అభిమానులు, పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పుట్టినరోజు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరగూడెం సర్పంచ్ ఉషారాణి, సున్నం సురేష్ , ఎంపీటీసీ కంచర్ల సుధా రాణి, జగన్మోహన్ రెడ్డి, చౌదర్ రెడ్డి, పుల్లారెడ్డి, ప్రసాద్, కొండపల్లి రామారావు, కలపాల సతీష్,జాలా పెద్దరాజు, కుమ్మరపల్లి ప్రకాశం, దాసరి కన్నయ్య, పటాన్ నవాబ్ ఖాన్, దాసరి భద్రయ్య, దరగూడెం లక్ష్మీపురం యూత్ భారీగా పాల్గొన్నారు.

# రామాయనహట్టిలో భువనేశ్వరి బర్తడే వేడుకలు ఘనంగా



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 21 :** గుడిబండ: మండలం జమ్మలబండ పంచాయతీ పరిధిలోని రామాయనహట్టి గ్రామంలో దొడ్డిరప్ప సిద్దేశ్ తిప్పేస్వామి రామ్ ఆధ్వర్యంలో భువనేశ్వరి బర్తడే వేడుకలు నేటి రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని యూత్ అసోసియేషన్ సభ్యులు ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామస్థుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలో భక్తి కార్యక్రమాలు, సామూహిక భోజనాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు టీడీపీ మాజీ వైస్ చైర్మన్ పుష్పవతి




**నందవరం డిసెంబర్ 21(ప్రజాజ్యోతి ):** కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు జంబు పుష్పావతి మండల కేంద్రంలో లింగాయతి వీధి లో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు పల్స్ పోలియో ప్రతి చిన్న పిల్లలకు కచ్చితంగా వేయించాలన్నారు.

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

– పోలియో దినం పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే చిర్రి



**డిసెంబర్.. 21 (ప్రజాజ్యోతి / జీలుగుమిల్లి )** జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో పోలియో దినం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజు పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి తల్లి--తండ్రి బాధ్యతగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి. ఆరోగ్యవంతమైన భవిష్యత్ కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోజనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము,అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీనివాస్,తోట బాలు,డిప్యూటీ డీఎంహెచ్ఓ సురేష్,జిల్లా మలేరియా అధికారి, కురం ప్రసాదు,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా సువాసిని కి నివాళులర్పించిన ఏపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్..



**డిసెంబర్..21 (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ):** నారా ప్రశాంత్ మాతృమూర్తి సువాసిని స్వర్గస్తులైన సందర్భంగా సువాసినిపెద్దకర్మ ఆదివారం నారావారిపల్లి లో వారి స్వగృహము నందు జరిగినది.సువాసినిపెద్దకర్మ కార్యక్రమంలో నాయకులతో కలిసి టిడిపి ఏపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ పాల్గొనిసువాసిని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జనహృదయనేత జగనన్న జన్మదిన వేడుకలు



**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా గుంతకల్లు పట్టణంలో గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా గుంతకల్లు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి అనంతరం భారీగా ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల కు బెడ్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, గుత్తి, పామిడి పట్టణ,మండలవైకాపానాయకులు,కార్యకర్తలుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జి ఎర్రగుడిలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

### వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్



**తుగ్గలి డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** తుగ్గలి మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, వైయస్సార్సీపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని పేర్కొన్నారు. ప్రజలంతా ఇంకా వైఎస్ఆర్సిపి తోనే ఉన్నారని, రాబోయే 2029 ఎన్నికల్లో దేశంలోనే అత్యధిక మెజార్టీతో వైఎస్ఆర్సిపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కచ్చితంగా 2029లో వైఎస్ఆర్సిపి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ జన్మదిన వేడుకల్లో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు తదితర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...


## "పల్స్ పోలియో" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక వైయమ్మార్ కాలనీ అరవిందా ఆశ్రమం అరవింద స్కూల్ నందు "పల్స్ పోలియో" కార్యక్రమంలో పాల్గొని పిల్లలకు పోలియో చుక్కలు వేసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం మన బాధ్యత. ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం,ఐదేళ్ల లోపు వయస్సు గల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించండి. పోలియో మహమ్మారిని తరిమికొట్టే ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ గీతా, మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి,శ్రీ అగస్తేశ్వర స్వామి ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి, స్థానిక కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, యోగివేమన ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ అధ్యక్షులు రసూల్ గౌస్,డాక్టర్ నజీర్,3 టౌన్ సీఐ రామాం జనేయులు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పకుండా వేయించండి

### టిడిపి మండల కన్వీనర్ కాశీం వలి



**నందవరం డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కా ర్యక్రమంలో మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి. 0 నుంచి 5 సంవత్సరాల వయ సులోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి.పోలియో రహిత భారతదేశం కోసం ప్రతి ఒక్కరం క ృషి చేద్దాం.ఎమ్మెల్యే బీ వీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజూ నందవరం మండల కన్వీనర్ ఖాసింవలి మరియు టీడీపి నాయకులు తిమ్మారాజ్, డి. లక్ష్మన్న, బాపురం శీను, ఓ. లక్ష్మన్న, గిర్నీ ఈశ,జి. వెంకటేష్,చుక్క. దుల్లయ్య, జి. బం గారి, సి. మహేష్.బీరప్ప స్వామి టెంపుల్ నందు పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## జమ్మలబండలో డ్రైనేజ్ సమస్యలు: ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు





**గుడిబండ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 21 :** గుడిబండ :మండలం పరిధిలో జమ్మలబండ గ్రామపంచాయతీలో డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. గ్రామంలోని ప్రధాన రహదారిపై మరుగుదొడ్ల మురికి నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. ఈ నీరు రోడ్డుపైకి వచ్చి, గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తోంది.ప్రతి రోజు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లే సమయంలో ఈ మురికి నీటిలో నడవాల్సి వస్తోంది. రైతులు తమ పొలాలకు వెళ్లే దారిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చుట్టుపక్కల ఇళ్లలో మురికి నీళ్లు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగి, సాయంత్రం సమయంలో దోమల బెడద అధికమవుతోంది. ఇది ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతోంది.గ్రామస్థులు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజలు అధికారులను వెంటనే స్పందించి, డ్రైనేజ్ వ్యవస్థను మరమ్మతు చేసి, రహదారిపై మురికి నీరు పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# పోలియో నిర్మూలనే లక్ష్యం

# బాపట్లలో పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం

**బాపట్ల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా స్పష్టం చేశారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం బాపట్ల పట్టణంలోని రైల్వే పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రిబ్బన్ కత్తిరించి కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్, చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి అవగాహన కల్పించారు. పోలియోను పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. నవజాత శిశువుల నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయడం ద్వారా వారి భవిష్యత్తును సురక్షితంగా మార్చవచ్చన్నారు. రెండు చుక్కల పోలియో మందుతో ప్రాణాంతక వ్యాధిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,315 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి, సుమారు 1.45 లక్షల మంది చిన్నారులకు చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్డీఓ పి. గ్లోరియా, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ ప్రవీణ్, తహసీల్దార్ షాలీమా తదితరులు పాల్గొన్నారు.





## చిన్నారులను పోలియో నుండి రక్షించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకం

- ఈ కార్యక్రమం ఆరోగ్యకరమైన భవిష్యత్ నిర్మాణానికి ఎంతగానో దోహదపడుతుంది
- ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు



**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్ :**పోలియో వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి చిన్నారులను రక్షించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెలేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో గల 57 వ డివిజన్ కేర్ అండ్ షేర్ స్కూల్ నందు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులను కోరారు. సమాజంలో ఆరోగ్యకరమైన భవిష్యత్ నిర్మాణానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, అధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం వల్లే ఇలాంటి కార్యక్రమాలు విజయవంతమవుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, స్థానిక నాయకులు, పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54 వ జన్మదిన వేడుకలు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద వైకాపా పార్టీ అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 54వ జన్మదిన వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి,కార్యకర్తలు ,నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పొందూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివ ృద్ధి కార్యక్రమాలు ప్రజల హ ృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. కూటమి ప్రభుత్వము పై ప్రజలు పెట్టుకున్న ఆశలు అడియాసలు అయ్యాయని ప్రజలు విసిగి చెంది ఉన్నారని, మళ్లీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు,అనకాపల్లి గోవిందరావు, కూన రమణమ్మ,గుడ్ల మోహన్, సర్పంచులు చింతాడ ప్రసాదరావు,బొడ్డేపల్లి గంగాధర్,కొంచాడ గిరిబాబు,కంబాపు సూర్యారావు, ,కిల్లాన సూర్యారావు,నాయకులు , కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఖేలో ఇండియా అస్మితా లీక్ పోటీలు విజయవంతం



**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో అండర్ 14, 16 బాలికలకు జిల్లాస్థాయి ఖేలో ఇండియా లీగ్ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు పథకాలు మరియు కరపత్రాలు అందించబడ్డాయి. ఈ క్రీడలకు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మార్తల సుధాకర్ రెడ్డి విచ్చేశారు. క్రీడాకారుల ఉద్దేశించి ఈ ఖేలోఇండియా లీగ్ మంచి ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మంచి అవకాశం అని చెప్పారు. ముగింపు సభలో జిల్లా సంఘం అధ్యక్షులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి క్రీడలు మరెన్నో జరపాలని ఆశిస్తున్నామని దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో గల క్రీడా ప్రతిభను వెలికి తీస్తామన్నారు. ఈ క్రీడలకు గుంటూరు జిల్లాకు చెందిన కె రాజా లెవెల్ 1 కోచ్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అబ్జర్వర్ గా వ్యవహరించారు. ఈ క్రీడల నిర్వహణలో వ్యాయామ సంచాలకులు నాగూర్ భాష, రమణయ్య, షేక్ బాబు, సుబ్బయ్య, లక్ష్మి, రాఘవ, సతీష్ రెడ్డి , సంజీవ్, బి భాష, ఖాదర్ రెడ్డి సీనియర్ క్రీడాకారులు రఫీ సహకరించారని వారందరికీ నిర్వాహకులు బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి, ఆహ్మర్ భాష ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి.

### ..రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు.





**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 21,(ప్రజా జ్యోతి). :** కళ్యాణదుర్గం పట్టణ రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు పత్రిక ప్రకటనకు తెలియజేస్తూ,జిల్లా కలెక్టరు, అనంతపురము వారి ఆదేశాల మేరకు,ప్రతి సోమవారం జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగా రేపు అనగా సోమవారం రోజున కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధి లో ఉన్న అన్ని తహసీల్దారు కార్యాలయముల నందు మరియు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది.కావున ప్రజలు అందరూ సదరు వేదిక ను వినియోగించు కోవలసినదిగా తెలియజేయడమైం ది.భూములకు సంబంధించి మ్యుటేషన్,ఆర్.ఓ.ఆర్. (రికార్డు అఫ్ రైట్స్),యఫ్. లైన్ మరియు సబ్ డివిజన్ వంటి చాలా సమస్యలు మండల స్థాయి లేదా డివిజన్ స్థాయి నందు పరిష్కరింప బడతాయి.కావున సదరు సమస్యలకు సంబంధించి పరిష్కారముకై ముందు మండల స్థాయి నందు తహశీల్దారు ను మరియు డివిజన్ స్థాయి నందు రెవిన్యూ డివిజనల్ అధికారి వారిని సంప్రదించ వలసినది గా కోరడమైనది.కావున ప్రజలందరూ మండల స్థాయి మరియు రెవిన్యూ డివిజన్ స్థాయి నందు జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును సద్వినియోగం చేసుకోనవలసినదిగా తెలియజేస్తూ మరియు సదరు సమస్యలు క్రింది స్థాయిలో పరిష్కారం కాని యెడల మాత్రమె గౌరవ జిల్లా కలెక్టరు వారిని సంప్రదించ వలసినదిగా పత్రికా ప్రకటన మూలకముగా తెలియజేయడమైనదని,రెవెన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు పత్రిక ప్రకటనలో వివరింపబడ్డారు.

# క్రిస్మస్-న్యూ ఇయర్ పేరుతో సైబర్ మోసాలు

### అపరిచిత లింక్‌లకు దూరంగా ఉండాలి: జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్

**బాపట్ల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను అవకాశంగా మలుచుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. క్రిస్మస్ గిఫ్ట్,న్యూ ఇయర్ గిఫ్ట్ పేర్లతో సోషల్ మీడియాలో పంపిస్తున్న అపరిచిత లింక్‌లు, ఫైల్‌లను క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందన్నారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఎస్పీ మాట్లాడుతూ, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇమెయిల్ వంటి వేదికల ద్వారా ఆకర్షణీయమైన ఆఫర్లతో సందేశాలు పంపి ప్రజలను మోసగాళ్లు వలలో పడేస్తున్నారని తెలిపారు. లింక్‌లను ఓపెన్ చేసిన వెంటనే మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణ సాధించి ఖాతాల నుంచి నగదు దోచుకుంటున్నారని పేర్కొన్నారు.పండుగల సమయంలో ఆన్‌లైన్ షాపింగ్ లావాదేవీలు పెరగడంతో నకిలీ రీఫండ్‌లు, క్యాష్‌బ్యాక్‌లు, బోనస్‌లు అంటూ లింక్‌లు పంపిస్తున్నారని చెప్పారు. అలాగే విదేశీ లాటరీలు, భారీ డిస్కౌంట్లు, హోటల్%--%ట్రావెల్ ఆఫర్ల పేరుతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీ లు అడుగుతున్నారని తెలిపారు. ఇటువంటి మోసాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించవద్దని సూచించారు. పాన్, ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు, కార్డ్ సమాచారం వంటి వ్యక్తిగత డేటాను అపరిచితులకు పంచుకోవద్దని ఎస్పీ హెచ్చరించారు. ఫోన్ నంబర్ ఆధారంగా కూడా మోసాలు జరిగే అవకాశముందని తెలిపారు. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకూడదని, తెలియని యాప్‌లు డౌన్‌లోడ్ చేయకూడదని సూచించారు. ఓటీపీ, పిన్, సి వి వి, లను ఎవరితోనూ పంచుకోకూడదని, తెలియని,క్యూఆర్, కోడ్‌లను స్కాన్ చేయవద్దని తెలిపారు. రెండు దశల ధ ృవీకరణను అమలు చేయడం, మొబైల్ అప్లికేషన్‌లను క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయడం అవసరమన్నారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే సైబర్ క్రైమ్ గవర్నమెంట్ డాట్ ఇన్, వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని లేదా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని సూచించారు. సంబంధిత ఆధారాలను భద్రపరచుకుని సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



# ప్రొద్దుటూరు లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదిన వేడుకలు

**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ప్రధాత అని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలు ఆయన ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగనో మ్హన్ రెడ్డి కారణ జన్ముడని, సంక్షేమ ప్రదాతగా ఎన్నో పథకాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టకున్న జననేత అని వివరించారు. జగన్ జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగానే కాక, దేశ విదేశాల్లోని తెలుగు వారు ఘనంగా చేసుకుంటున్నారని తెలిపారు. జగన్ తిరిగి ముఖ్య మంత్రి కావాలని, మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందివ్వాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందరేగా ముందుగా స్థానిక బొల్లవరం ఆంజనేయస్వామి గుడి వద్ద వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మాజీ కౌన్సిలర్ పెద్దిరెడ్డి శౌరి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలకు వైసీపీ కుటుంబ సభ్యులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందరేగా ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నందు ప్రసవించిన మాతృమూర్తులకు, రోగులకు కడప జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి ఏర్పాటుచేసిన పండ్లు, బ్రెడ్లు ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు యాకోబు, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ జేష్టాది శారద ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రజలకు అన్నదానం నిర్వహించారు. కాగా సాయంత్రం వైఎంఆర్ కాలనీలోని 4 వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గం రాజుపాలెం మండలంలోని కొర్రపాడు గ్రామంలో రాజుపాలెం వై.యస్.ఆర్.సి.పి మండల కన్వీనర్ బాణా కొండారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి హాజంయ్యారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ జగన్ మోహ న్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సుమారు 53 మంది రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం, గ్రామీణ ప్రజలకు ఎస్.ఎస్ హెూలీస్టిక్ హాస్పిటల్ తరపున ఉచితంగా వైద్యం అందించడం ఎంతో సూర్తేదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# జమ్మలబండలో వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా

## వైఎస్సార్ సీపీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహణ



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 21 :** గుడిబండ :మండల పరిధిలోని జమ్మలబండ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.బి. శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరేగా పంచాయతీ వైసీపీ నా యకులు, ఎంపీటీసీ రత్నమ్మ, శివకుమార్, మాజీ డీలర్ పుట్లింగప్ప, నాయకులు నటరాజ్, చంద్రశేఖర్, నాగరాజు, ఈరన్న, హనుమంతు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సురేష్, పండ్లు, నాగప్ప, ధనుంజయ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.వైఎస్ జగన్ సేవా తత్వాన్ని స్మరించుకుంటూ కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు నాయకులు కృషి చేశారు.

# పోలియో చుక్కలతో ఆరోగ్యవంతమైన భవిష్యత్తు వైపు అడుగులు

## బూదిపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు జరామప్ప



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 21 :** గుడిబండ :మండలంలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలోని బూదిపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు బూదిపల్లి జరామప్ప హాజరై చిన్నారులకు చుక్కలు వేయించారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ %--% "పోలియో చుక్కలు ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్య భద్రతకు కీలకం. ప్రతి తల్లిదండ్రుడు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు చురుకుగా పాల్గొన్నారు. చిన్నారులకు చుక్కలు వేయడం, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు గ్రామ స్థాయిలో నిర్వహించడం అభినందనీయం అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇరాన్ భాష



**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** :పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దు టూ రులో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో ప్రొద్దు టూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరానే భాష పాల్గొన్నారు. ఈ సందరేగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. 0 నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆయన తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమం చిన్నారుల ఆరోగ్య రక్షణకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఎవ్వరూ నిర్లక్ష్యం చేయకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని, ఈ కార్యక్రమానికి ప్రజలందరూ చురుకుగా సహకరించాలని ఇరానే భాష కోరారు.

# అంతా మోసం..అధికారులు తనిఖీలు.

## తొమ్మిది కేసులు నమోదు, జరిమాన.



**ముత్తుకూరు, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)** అంతా మోసం వ్యాపారంలో దీంతో ప్రభుత్వ శాఖల అధికారులు ముత్తుకూరు మండల కేంద్రంలో కొన్ని వ్యాపార దుకాణాల పైన దాడులు చేసి మోసాలు గుర్తించారు. ఆదివారం విజయవాడ చెందిన విజిలెన్స్ అధికారులతో పాటు స్థానిక తూనికలు కొలతల శాఖ అధికారులు ముత్తుకూరు మండల కేంద్రంలో పర్యటన చేసి మోసాన్ని బయటికి తీశారు. తూకాల్లో మోసాలు ఉన్నట్లు గుర్తించారు. అదే విధంగా బియ్యం బస్తాల్లో బరువు వ్యత్యాసం ఉండడాన్ని తనిఖీల్లో తెలుసుకున్నారు. తొమ్మిది కేసులు నమోదు చేసి జరిమానా వధించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు శ్రీహరిరావు, వెంకటరెడ్డి, కృష? ప్రసాద్, లీగల్ మెట్రాలజీ అధికారి రియాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు.

## జగన్ జన్మదిన కానుకగా దివ్యాంగులకు అరవిందనాథరెడ్డి దుస్తుల వితరణ



**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** : జననేత వైయస్ జగన్ 53వ జన్మదిన సందరేగా 30 మంది దివ్యాంగులకు సింహాద్రిపురం వైఎస్ఆర్ సీపీ సీనియర్ నేత వెన్నపూస అరవిందనాథరెడ్డి దుస్తులు వితరణగా అందించారు. పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు మాజీచైర్మన్ గోటూరు చిన్నప్ప, హాలు గంగాధర్ రెడ్డి తదితరులు జగన్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. జగన్ ఆయురారోగ్యాలతో, అప్రతిహత ప్రజాదరణతో అదుతే విజయాలు సాధించి, ఆంధ్రరాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు, తనదైన శైలిలో సువర?పాలన అందించేందుకు తగిన శక్తియుక్తులను ఆదేవుడు ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం సీనియర్ వైఎస్ఆర్సిపి నేత, ప్రముఖ రైతునాయకులు వెన్నపూస అరవిందనాథరెడ్డిని దృశ్యాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమానికి విశిష్ట అతిధులుగా విచ్చేసిన సింహాద్రిపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, బిదినంచర్ల బ్రహ్మానందరెడ్డి తదితరుల చేతుల మీదుగా 30 మంది దివ్యాంగులకు, అరవింద నాథరెడ్డి సమకూర్చిన దుస్తులను పంపిణీ చేశారు. ఈసందరేగా దేవి రెడ్డి శ్రీకాంత్ రెడ్డిని వికలాంగుల సంఘంసభ్యులు ఘనసన్మానం చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, వైయస్సార్ వికలాంగుల విభాగం పులివెందుల కన్వీనర్ చాగలేటి భాస్కర్, లోమడ హృషి కేశవరెడ్డి, సోమా చెన్నకేశవరెడ్డి, రామగిరి జనార్ధన్ రెడ్డి, కాంబల్లె జగన్, ప్రముఖ సినీ నటుడు పద్మనాభం కుమారుడు ఆనంద్, కామధేను టెక్స్ టైల్స్ యజమాని చాంద్ బాషా, కౌన్సిలర్ దాసరి చంద్రమౌళి, హరి, ఈశ్వరయ్య, బలిజ పల్లె గంగిరెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజానికి సహకారం ఇవ్వాలి.

## మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవి కృప.



**ముత్తుకూరు, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి)** పోలియో రహిత సమాజానికి పిల్లల తల్లిదండ్రులు సహకారం ఇవ్వాలని వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవి కృప కోరారు. ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా 73 కేంద్రాల్లో 7325 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసి 95 శాతం పూర్తి చేశా మని మెడికల్ ఆఫీసర్ తెలిపినారు. మొట్టమొదటి రోజు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేశామని ఆమె పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పోలియో చుక్కలు వేసినట్లు పేర్కొన్నారు

# కృషపట్నం ఆలయంలో పవిత్రోత్సవములు.

## ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి కృష.



ముత్తుకూరు, డిసెంబర్ 21( ప్రజా జ్యోతి) కృషపట్నం గ్రామంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుంచి 24వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం పవిత్రోత్సవములుకార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి వి గిరి కృష? ఆదివారం తెలిపారు. మూడు రోజులపాటు పూజా కార్యక్రమాలు తోపాటు భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పొందాలన్నారు

# పోలియో రహిత భారతాన్ని కాపాడుకోవాలి

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



**బాపట్ల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** పోలియో రహిత భారతాన్ని కొనసాగించాలంటే ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బాపట్ల పట్టణంలోని 3 వ వార్డు రెల్లికాలని ఎలిమెంటరీ స్కూల్లో, 7వ వార్డు శారదాపురి కాలనీలోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర%--%రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైందన్నారు. పోలియో ఒకసారి సోకితే జీవితాంతం వికలాంగత్వానికి దారి తీసే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనికి పూర్తి చికిత్స లేకపోయినా నివారణ మాత్రం పూర్తిగా సాధ్యమని చెప్పారు. అదే పోలియో చుక్కలని వివరించారు. పల్స్ పోలియో కార్యక్రమం వల్లే భారత్ పోలియో రహిత దేశంగా నిలిచిందని, అయితే నిర్లక్ష్యం చేస్తే వైరస్ మళ్లీ ప్రవేశించే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుకే 0 నుంచి 5 ఏళ్ల లోపు ప్రతి చిన్నారికి, ఇప్పటికే వేసినప్పటికీ ప్రతి రౌండ్లో పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఇవి పూర్తిగా సురక్షితమైనవని, ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు నమ్మకుండా తమ పిల్లల భవిష్యత్తు కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ఒక్క పిల్లవాడిని కూడా మిస్ కాకూడదు అనే నినాదంతో అందరూ కలిసి పోలియో రహిత భారతాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్



**ఎమ్మిగనూరు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని తిమ్మాపురంలో మట్టి లోడుతో వెళ్తున్న వాహనం అదుపు తప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆ సమయంలో కరెంట్ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్థులు తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు

## మంత్రి ఆనం, ఎమ్మెల్యే పితాని

**పోడూరు (ప్రజా జ్యోతి ) డిసెంబర్ 21:** అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు అని దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, మాజీమంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, ఏపీ శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ అన్నారు. పోడూరు మండలం జగన్నాధపురం లో సుమారు రూ. కోటి నిధులతో నిర్మించనున్న రామేశ్వర స్వామిస్వామి ఆలయం ఆలయ నిర్మాణ పనులను వారిరువురూ పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి నిధులు సరిపోవని, ఆలయానికి చుట్టూ ప్రాంగణాన్ని పెంచే క్రమంలో టైల్స్ ఏర్పాటుకు రూమ్ మరో రూ.50 లక్షలు అవసరమని ఆలయ చైర్మన్ దశిక మంత్రి దృష్టికి తీసుకురాగా నిర్మాణానికి పూర్తి నిధులు అందజేస్తామని హామీ ఇచ్చారు. సందరేగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్య వైద్యంతో పాటు దేవాలయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు. ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆచంట నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న శుభపరిణామా అన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని ఉద్దేశ్యంతో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ దశగా రామ్మోహన్రావు జనసేన అధ్యక్షుడు, కలిగినీడు నాగేంద్ర, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం చైర్మన్ బొంతు శ్రీనివాస్, టిడిపి గ్రామ అధ్యక్షుడు గుడాల సూర్యనారాయణ (సూరి పండు), టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొడమంచిలి సాగర్, కూటమి నాయకులు గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న వైసీపీ శ్రేణులు.

ఘనంగా మాజీ సీఎం పుట్టినరోజు వేడుకలు.




**ప్రజా జ్యోతి ,డిసెంబర్21, ( పోడూరు):** పోడూరు మండలం కవిటంలోమాజీ సి ఎం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది వైసీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. కేక్ కటింగ్ చేసి పేదలకు చీరలు దుప్పట్లు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిటిసి సభ్యుడు గుంటూరు పెద్దిరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. అభివ ృద్ధికి మారుపేరు వైసీపీ ప్రభుత్వమని, కూటమి ప్రభుత్వంలో ప్రజలను మభ్య పెట్టడం తప్ప జరిగిన అభివ ృద్ధి లేదన్నారు. అమరావతి రాజధాని వల్ల ఒరిగిందేమీ లేదన్నారు కార్యక్రమంలో సర్పంచి చిట్టి గొల్ల పూరి?మ ఎంపీపీ సుమంగళి వైసిపి నాయకులు పడాల సత్యనారాయణ రెడ్డి (అబ్బు ), బుడితి భీమారావు, మండా కాశీ విశ్వనాథరెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.


## పోలియో మహమ్మారిని తరిమికొడదాం

గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** పోలియో మహమ్మారిని తరిమికొడదా మని గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో డే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని స్వయంగా పిల్లలకు పోలిచు క్కలు వేయడం జరిగింది. ఈ పోలియో చుక్కలు పుట్టినప్పు డు నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు ప్రతి సంవత్సరం రెండు చుక్కలు ప్రభుత్వం దేశమంతట ప్రభుత్వ ఆసుప త్రిలో, అంగన్వాడి కేంద్రాలలో వేయడం జరుగుతుంది.దీని ద్వారా పిల్లలలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అని తెలిపారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాచవారిపల్లి గ్రామంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు



**దుత్తలూరు డిసెంబర్ 21 ప్రజా జ్యోతి ప్రతినిధి డి ప్రసాద్ :** దుత్తలూరు మండలం రాచవారిపల్లి గ్రామం లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్బంగా గ్రామం లోని నంబూరి రోషిరెడ్డి మరియు కొంకల వేములారెడ్డి ఆద్వర్యం లో కేక్ కటింగ్ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మరియు అభివ ృద్ధి గురించి వివరించారు ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు నక్కా మల్లికార్జున,నక్కా మోహనరావు,బడే చంద్రారెడ్డి, నంబూరి మాల్యాద్రి రెడ్డి, కోలా నాగార్జున, బాణా కృషా? రెడ్డి,కొంకల సూర్య రెడ్డి జనమాల బాల నారాయణ గ్రామప్రజలు తదిరులు పాల్గోని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

## దుత్తలూరు బీసీ కాలనీ ఉర్దూ పాఠశాలలోపల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నేత అందె రామయ్య



**దుత్తలూరు డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)ప్రతినిధి డి. ప్రసాద్ :** చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా, దుత్తలూరు మం డలంలోని బీసీ కాలనీ ఉర్దూ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని బీజేపీ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దుత్తలూరు మండల ప్రధాన కార్యదర్శి అందె రామయ్య పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.రామయ్య మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా వైకల్యం లేని సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. అంతే కాకుండా స్థానిక వైద్య సిబ్బంది మరియు ఆశా వర్కర్ల సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, బీజేపీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఆదివారం హ్యాపీ సండేలో కళల సందడి






**బాపట్ల డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు, బాపట్ల జిల్లా కలెక్టర్ .వినోద్ కుమార్ వాసుదేవ ఐఏఎస్ ఆదేశాలు, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 3వ వార్డు పొట్టి శ్రీరాములు మునిసిపల్ పార్కులో నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది.మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి నేత ృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని మునిసిపల్ ఇంజనీర్ ఎస్.ఎస్.ఆర్. క ృషా? రెడ్డి, చిన్నారుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు కూచిపూడి, భరతనాట్యం వంటి న ృత్యాలతో భారతీయ సంస్క ృతీ సంప్రదాయాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా చిన్నారుల న ృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. మానవత స్వఛరేద సంస్థ ప్రతినిధులు ఎల్ఈడీ దీపాల వల్ల కలిగే అనర్థాలపై సందేశాత్మక నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి ఎస్. మల్లిఖార్జున రావు, సైన్స్ అధికారి సాదిక్, రెడ్క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు నారాయణ భట్టు, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, చేవూరి కరుణ, 3వ వార్డు మాజీ కౌన్సిలర్ పరిశా రమేష్, స్వఛరేద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంస్కరణల పేరుతో సర్కారు విద్యలో సంక్షోభం

-ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం.

-యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా




**బద్వేల్ డిసెంబరు 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకవర్గాలు సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా విమర్శించారు. ఆదివారం ఉదయం మైదుకూరులోని స్థానిక డిసిఎల్ కళ్యాణమండపంలో నిర్వహించిన యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అంతకుముందు ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి డిసిఎల్ కళ్యాణ మండపం వరకు ఉపాధ్యాయులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, యుటిఎఫ్ పతాకాన్ని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి లక్ష్మీరాజ మాట్లాడుతూ సంస్కరణల అమలు పేరుతో పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతలనుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే పాఠశాలల్లో నిరంతరం ఉపాధ్యాయుని బోధనా సమయాన్ని హరిస్తూ, బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. పాలకవర్గాలు విద్యారంగాన్ని ప్రయోగ శాలగా మార్చి వింతైన వినూత్న పద్ధతులలో నిరంతరం ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఆరోపించారు. పాలకుల విధానాల ఫలితంగా పేదవాడికి విద్య అందని ద్రాక్షాలా, అంగడి సరుకుగా మారిందన్నారు. గుత్త పెట్టుబడిదారీ సంస్థల అడుగులకు మడుగులొత్తుతూ విద్యను ప్రైవేటీకరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ లక్ష్యం అని పేర్కొంటూనే ప్రభుత్వ విద్యకు పాతరేస్తున్నదని దుయ్యబట్టారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక పేరుతో హడావిడి స ృష్టిస్తూ సెలవులు లేకుండా చేసి ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల పరీక్షలను, మూల్యాంకన విధానాన్ని ఒక ప్రహసనంగా మార్చివేసి గందరగోళానికి గురి చేస్తున్నా రన్నారు. యుటిఎఫ్ ప్రచుర ణల విభాగం రాష్ట్ర చైర్మన్ ఎం. హనుమంతరావు మాట్లా డుతూ ఎన్నికలకు ముందు ఉ ద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం, ఉద్యోగుల అండదం డలతో గద్దెనెక్కి ఇప్పుడు ఉద్యో గులను విస్మరించడం దుర్మార్గ మన్నారు. 2002 జూలై మాసం నుండి 12వ పిఆర్సీ ని అమలు చేయాల్సినప్పటికీ, రెండున్నరేళ్లయినా దాని ఊసే లేద న్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిల చెల్లింపులో మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. అధికారంలోకొచ్చిన ఆరు మాసాల్లోగా బకాయిల చెల్లింపులకు చర్యలు చేపడతామని ఆరాటంగా ప్రకటించిన కూటమి పెద్దలు ఇప్పటివరకు కేవలం 8500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. మిగిలిన 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టతే లేద న్నారు. సకాలంలో డిఎ చెల్లింపులు చేపట్టకపోతే ఉద్యోగులు ఎలా బ్రతుకుతారంటూ ప్రతిపక్షంలో మొసలి కన్నీరు కార్చిన కూటమి నేతలు నేడు మూడు డీఏలను చెల్లించకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగుల జీవన్మరణ సమస్య అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ఏంటని ఆయన నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రకటించుకునే పాలకులు ఉద్యోగుల విషయంలో మొండిగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమనే విషయాన్ని గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఉపాధ్యాయుల మెడ పై టెట్ కత్తిని వేలాడదీయడం సబబు కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో కాలయాపన చేయడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాలకవర్గాలు చిత్తశుద్ధి చూపకపోతే పోరాటాలతోనే సమాధానం చెబుతామన్నారు.సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ విధానాల వల్ల సగటు ఉపాధ్యాయుడు ఆందోళనలో కొనసాగుతున్నాడన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి క ృషి చేయకుండా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేసే కార్యక్రమాలను నిరంతరం రూపొందించి అమలు చేసే పనిలో ఉన్నారన్నారు. ఇలాంటి విధానాలను ప్రభుత్వం, విద్యా శాఖ అధికారులు విడనాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివ కుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.శ్రీనివాసులు, సి.వి.రమణ, కె. చెన్నయ్య, కె.మురళి క ృష?, బి.ప్రసన్న లక్ష్మి, ఎస్.ఎజాస్ అహమ్మద్, టి.శివ ప్రసాద్, ఈ.బాల జోజి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిషా? రెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి. సుదర్శన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- 58 ఏళ్ల తర్వాత ఒకచోట చేరిన 1966 - 67 పూర్వపు విద్యార్థులు

-ఆనాటి మధురానుభూతులను నెమరువేసుకుంటూ ఆనందోత్సాహాల మధ్య సాగిన కార్యక్రమం

-పలువురికి ఘనంగా సన్మానాలు






**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :**

పొందూరు మండల కేంద్రంలో స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో ఒకప్పటి స్థానిక జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ ఉన్నత పాఠశాల(ప్రస్తుత ఉన్నత పాఠశాల)పన్నెండో తరగతి 1966-67 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యుత్సాహంగా జరిగింది.58 ఏళ్ల సుదీర్ఘ కాలం తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.వీరంతా ఉద్యోగ లేదా ఆయా వ ృత్తుల నుంచి విరమించినవారే. సుమారు 75 ఏళ్ల వయసు వచ్చిన వారే.దీర్ఘ విరామం తర్వాత ఒకే గొడుగు కిందకు రావడంపై ఆనాటి మధురానుభూతులను నెమరువేసుకుంటూ కొన్ని గంటలపాటు మరో ప్రపంచం లో ఉర్రూతలూగారు.ఈ సందర్భంగా నాటి గురువులను స్మరించుకున్నారు.కొందరికి అనారోగ్య సమస్యలున్నా వాటిని మరచిపోయి హుషారుగా కనిపించారు.తమ మిత్రుల ఫోన్ నెంబర్లను తీసుకొని సెల్ లో సేవ్ చేసుకున్న ద ృశ్యాలు కనిపించాయి.స్థానిక ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ ఎం.వి.నాగేశ్వరరావును పూర్వ విద్యార్థులు దుశ్శాలువ, పుష్పగుచ్ఛం, మెమెంటోను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు జీవితంలోని ఈ చరమ దశలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం అవసరమని హితవు పలికారు.ఆరోగ్య సూత్రాలను వివరించారు.ఈ కార్యక్రమానికి వాండ్రంగి దామోదరరావు,అల్లంశెట్టిమణిభూషణరావు,వి.వి.గోవిందరావు,జి.వి.సాంబశివరావు ఆధ్వర్యం వహించారు.ఈ కార్యక్రమం లో సువ్వారి ఆనంద రావు,ఆట్ల మణి భూషణ్ రావు,వాండ్రంగి దామోదర్ రావు,గుంటుకు సాంబ శివ రావు,గుంటుకు బుచ్చి బాబు,వడగా గోవింద,బల్ల సత్యనారాయణ,గన్నవరపు భక్త వత్సలామ్,మాడుగుల మోహన్ రావు,దున్న చిట్టి బాబు, ఉప్పలపాటి పేంటి రాజు,వాండ్రంగి భాస్కర్ రావు ,ఉప్పలపాటి శ్రీరామ్ మూర్తి,గుర్రాల జగన్నాథం,వై సూ ర్యనారాయణ,పొలి శెట్టి లక్ష్మి,అనకాపల్లి సత్యవతి,కాపల మోహన్ రావు,గుంటుకు వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## నిండు ఆరోగ్యానికి ధ్యానమే మార్గం..

ప్రపంచ ధ్యాన దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్..




**వింజమూరు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** నిండు ఆరోగ్యానికి ధ్యానమే మార్గమని, ధ్యానం చేయడం ద్వారా సంపూర? ఆరోగ్యం పొందవచ్చునని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు .ఆదివారం వింజమూరులోని శ్రీ వేద వ్యాస వశిష్ట ధ్యాన మందిరం నందు జరిగిన ప్రపంచ ధ్యాన దినోత్సవం లో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యానులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ, ధ్యానం దిన చర్యలో భాగమన్నారు. ధ్యానం చేయడం ద్వారా ఒత్తిడిని, అనారోగ్యాన్ని జయించవచ్చునని తెలిపారు. అనంతరం శ్రీ వేద వ్యాస వశిష్ట ధ్యాన మందిరం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధ్యానులు కొన్ని సమస్యలను ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిరమిడ్ మాస్టర్ వెంకటేశ్వర్లు,టిడిపి మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు గువ్వల క ృషా?రెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, కరకల నాగిరెడ్డి, ధ్యానులు తదితరులు ఉన్నారు.

## పోలియో రహిత సమాజమే ప్రతి ఒక్కరి లక్ష్యం...బాబు



**ఉదయగిరి డిసెంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) :** పోలియో రహిత సమాజమే ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలి అని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ పేర్కొన్నారు ఈరోజు పల్స్ పోలియో సందర్భంగా చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలను వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రతి ఒక్కరు తమ పిల్లలకు రెండు చుక్కలు పోలియో మందులు వాడి పోలియో రహిత సమాజంగా ఉండాలని తెలియజేశారని పేర్కొన్నారు.

## పోలియో చుక్కలు వేస్తున్న యువనేత రామక ృష.

పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ నరసయ్య నరసింహారావు, మల్లంపాటి కొండప నాయుడు



**వరికుంటపాడు డిసెంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) :** వరికుంటపాడు మండలంలోని తూర్పు రొంపి దొడ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ ప్రాథమిక కమ్యూనిటీ వైద్య అధికారి జీర్రా మరియా రోజా ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ యువనేత మారినేని రామక ృష?,సీనియర్ నాయకులు కూండ్ల నరసింహారావు, లక్ష్మీ నరసయ్య పాల్గొన్నారు. అనంతరం యువనేత మారినేని రామక ృష? చేతుల మీదగా పసి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.అనంతరం సీనియర్ నాయకులు నరసింహారావు, లక్ష్మీ నరసయ్య ,మల్లంపాటి కొండప నాయుడు చేతుల మీదుగా చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా యువనేత రామక ృష? మాట్లాడుతూ ప్రభుత్వం పోలియో రహిత సమాజాన్ని నిర్మించడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ ఆధ్వర్యంలో స్థానిక ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ నేత ృత్వంలో నియోజకవర్గంలో పోలియో చుక్కలు కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పుట్టిన పిల్లలు నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తెలియజేశారు. ఈ పోలియో చుక్కలు వేయడం ద్వారా తమ పిల్లలను అంగవైకల్యం నుండి శాశ్వతంగా కాపాడవచ్చు అని అన్నారు. అలాగే గ్రామంలో అంగవైకల్యం లేని పోలియో రహిత సమాజాన్ని నిర్మించవలసిన అవసరం ఉందని అందుకు ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఐదు సంవత్సరాలలోపు వారికి పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత గ్రామాన్ని తీర్చిదిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో దమ్ము మాల్యాద్రి, పులివర్తి భవాని, నూతలపాటి ప్రసన్న, తల్లిదండ్రులు,అంగన్వాడి టీచర్లు గోళ్ళ పద్మావతి, కంచుపాటి మరియమ్మ,వైద్య సిబ్బంది ఆశ వర్కర్ మెడ బలిమి సరస్వతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కచ్చితంగా మళ్ళీ అధికారంలోకి వస్తాం.!

## వైఎస్ఆర్సిపి నాయకులు అడుసు మల్లి సిసింద్రీ...!

**వరికుంటపాడు డిసెంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) :** ఎన్నికల్లో స్వప్రయోజనం కోసం ఎడాపెడా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని వైఎస్ఆర్సిపి నాయకులు అడుసు మల్లి సిసింద్రీ తెలిపారు.ఆదివారం వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా దిగువంత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు అడుసు మల్లి సిసింద్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగా భావించి సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించి 99 శాతం హామీలను నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ ప్రజల కోసమే ఆయన పోరాడుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్లీ భారీ మెజారిటీతో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడం ఖాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, ఉదయగిరి బూత్ అధ్యక్షులు యర్రగూటి చెంచు రెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, హైమారావు, భాస్కర్, జాజం వెంకటేశ్వర్లు, దేవరపు మధు, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సాయి, విషు?, చెన్నా రాయుడు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# జననేత జన్మదినం.. జగమంత సంబరం

## వైయస్సార్సీపి మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు

**వరికుంటపాడు డిసెంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) :** మండల కేంద్రమైన వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మండల తిరుపతి నాయుడు మాట్లాడుతూ చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు జీవితాల్లో సమూల మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు. రాజకీయాల్లో వైయస్ జగన్ ప్రస్తావన ఒక చరిత్ర ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శ ప్రాయుడు అయ్యారని కొనియాడారు. రాజకీయాలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. చంద్రబాబు మాయ మాటలు నమ్మినందుకు ప్రజలే బాధ పడుతున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నందుకు జనం ఆవేదన పడుతున్నారు. మళ్ళీ వచ్చేది జగన్ ప్రభుత్వమే. మంచి రోజులు త్వరలోనే వస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, ఉదయగిరి బూత్ అధ్యక్షులు యర్రగూటి చెంచు రెడ్డి, తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, యర్రగూటి మాలకొండయ్య, భాస్కర్, జాజాం వెంకటేశ్వర్లు, దేవరపు మధు, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సాయి, విషు?, చెన్నా రాయుడు, రాయవరపు మధుసూదన్ రావు, బాదం వెంకటనారాయణ రెడ్డి, నారాయణ, శేషం వేణు, రవీంద్ర, ఓబుల్ నాయుడు, పాలకొల్లు తిరుపతి రెడ్డి, శివారెడ్డి, జగదీశ్ రెడ్డి, సాయి, విషు?, అంబటి రాజేష్ యాదవ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పోలియో కేంద్రాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**బద్వేల్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అన్నారు బద్వేల్ పట్టణంలోని గుంతపల్లె క్రాస్ రోడ్స్ వద్ద ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర%--%రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమం ప్రజారోగ్య పరిరక్షణలో కీలకమైందన్నారు. పోలియో ఒకసారి సోకితే జీవితాంతం వికలాంగత్వానికి దారి తీసే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనికి పూర్తి చికిత్స లేకపోయినా నివారణ మాత్రం పూర్తిగా సాధ్యమని చెప్పారు. అదే పోలియో చుక్కలని వివరించారు. పల్స్ పోలియో కార్యక్రమం వల్లే భారత్ పోలియో రహిత దేశంగా నిలిచిందని, అయితే నిర్లక్ష్యం చేస్తే వైరస్ మళ్లీ ప్రవేశించే అవకాశం ఉందని హెచ్చరించారు. అందుకే 0 నుంచి 5 ఏళ్ల లోపు ప్రతి చిన్నారికి, ఇప్పటికే వేసినప్పటికీ ప్రతి రౌండ్‌లో పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందన్నారు. ఇవి పూర్తిగా సురక్షితమైనవని, ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు నమ్మకుండా తమ పిల్లల భవిష్యత్తు కోసం ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది తెలుగుదేశం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్

## దుత్తలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతంగా పోలియో డ్రైవ్



**దుత్తలూరు డిసెంబర్ 21(ప్రజా జ్యోతి)ప్రతినిధి డి. ప్రసాద్ :** దుత్తలూరు మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ప్రాంగణంలో పోలియో నిర్మూలన లక్ష్యంగా పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, ఐదు సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పోలియో వ్యాధి పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేసే ప్రమాదకరమైన వ్యాధి అని, దీనిని పూర్తిగా నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా పోలియో చుక్కల కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని తెలిపారు. పోలియో చుక్కలు వేయడం వల్ల చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరిగి, శాశ్వత వికలాంగతకు దారితీసే పోలియో వ్యాధి నుంచి పూర్తి రక్షణ లభిస్తుందని వివరించారు.ప్రభుత్వం చేపడుతున్న పోలియో నిర్మూలన కార్యక్రమం ఎంతో ప్రాధాన్యత కలిగినదని, తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పోలియో చుక్కల కేంద్రాలకు తీసుకువచ్చి చుక్కలు వేయించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్స్ పోలియో కార్యక్రమం లో కిషోర్ గునుకులబిజనసేన.



**నెల్లూరు బ్యూరో డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** నేటి నుంచి 3 రోజులు...రెండు చుక్కలు జీవితానికి రక్షణ పిల్లోడు ఆరోగ్యంగానే ఉంటేనే, కుటుంబం సంతోషంగా ఉంటుంది దేశం బలంగా ఉంటుంది అపోహలు మాని పిల్లలకు పోలియో చుక్కలు వేయించండి.ఇది మన అందరి సామాజిక బాధ్యత పోలియో చుక్కలు సురక్షమైనవి,ఉచితమైనవి అత్యవసరమైనవి.కిషోర్ గునుకులబిజనసేన జిల్లా ప్రధాన కార్యదర్శినేటి నుంచి పల్స్ పోలియో ఇమ్యూనైజేషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో నెల్లూరు సిటీ 16 డివిజన్ గుర్రాల మడుగు సంఘం వద్ద పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసే కేంద్రం వద్దకి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి సతీమణి డైరెక్టర్ గునుకుల విజయలక్ష్మి పిల్లలకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అదికారికంగా దేశం పోలియో రహితంగా ఉన్నప్పటికీ తిరిగి రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని గౌరవ ప్రధాని మోడీ గారి ఆధ్వర్యంలో సూచించబడింది.జాతీయ టీకాల దినోత్సవ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు, డిప్యూటీ సీఎం గారి పవన్ కళ్యాణ్ గారు, రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 76,000 బృందాలుగా ఈ రోజు టీకాలు వేయడం ప్రారంభించి రేపు ఎల్లుండి ఇళ్లను పరిశీలించి టీకా వేసిన ఇంటికి పి గుర్తును గుర్తువేసి వేయని ఇళ్ళ కి లి గుర్తు వేసి ఇంటింటా ప్రచారం చేయనున్నారు.పోలియో మహమ్మారి ఒకసారి వస్తే పోదు,అత్యంత ప్రమాదకరమైనది.అపోహలు మాని ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేసి పిల్లల్ని,సమాజాన్ని కాపాడవలసిన బాధ్యత తీసుకోవాలని తెలిపారు.నేటినుంచి ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో దాదాపు 54 లక్షల మందికి పోలియో చుక్కలు వేసే విధంగా అన్ని జిల్లాలకు దాదాపు 61 లక్షల డోసులు పంపించబడ్డాయి.దాదాపు 38,000 పై చిలకు బూతులు ఏర్పాటు చేసారు.ఐదు సంవత్సరాలలోపు ప్రతిబిడ్డకి పోలియో చుక్కలు పడేవిధంగా సామాజిక బాధ్యతను తీసుకొని ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలి.ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,ఎఎంసి డైరెక్టర్విజయలక్ష్మి జిల్లా కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,హెల్త్ వర్కర్లు స్వఛరేదంగా పల్స్ కార్యక్రమం లో పాల్గొంటున్న విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆహార పంపిణీ




**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డా. గంగాధర్ మరియు డా. అరుణ అభ్యర్థన మేరకు, పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి రోటరీ క్లబ్ గుంతకల్లు తరపున ఆహార సహకారం అందించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా పల్స్ పోలియో విధుల్లో నిమగ్నమైన సుమారు 250 మంది సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సేవా కార్యక్రమానికి వంకదారు ప్రదీప్ కుమార్ (శ్రీ విఘ్నేశ్ బుక్ వరల్డ్), సి.ఏ. రాధాస్వామి, రోటేరియన్ ఫణిశ్రీ అందించిన ఉదారమైన విరాళాలతో ఈ సహకారం సాధ్యమైంది.రోటరీ క్లబ్ గుంతకల్లు అధ్యక్షుడు తెలిపారు. అధ్యక్షులు మాట్లాడుతూ ప్రజారోగ్య కార్యక్రమాల్లో ముఖ్యంగా పోలియో నిర్మూలన వంటి జాతీయ కార్యక్రమాలకు రోటరీ సంస్థ ఎప్పుడూ ప్రభుత్వానికి తోడుగా నిలుస్తుందని తెలిపా రు.ఈ సేవా కార్యక్రమంలో సహకరించిన దాతలందరికీ, వైద్యులు మరియు ఆరోగ్య సిబ్బందికి రోటరీ క్లబ్ గుంతకల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు..

## నూరు శాతం పల్స్ పోలియో ను విజయవంతం చేయండి..

## ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..



**వింజమూరు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నేడు అనగా డిసెం బర్ 21 ఆదివారం జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నూరు శాతం విజయవంతం చే యాలని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరూ పోలియో చుక్కలు వేయి ంచుకోవాలన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించుకొని ఆరోగ్యవంతమైన జీవి తాన్ని గడపాలన్నారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా 54 లక్షల పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తు ందన్నారు. మూడు రోజులపాటు జరుగు పల్స్ పోలియో 21వ తేదీ బూత్ ల వారీగా, 22 ,23 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు. కనుక ఈ చక్కని అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

# నిండైన జీవితానికి రెండు చుక్కల బలం

## మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్



**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** నిండైన జీవితానికి రెండు చుక్కలే బలమని పోలియో మహమ్మారి వంటి ప్రాణాంతక వ్యాధులను పూర్తిగా నిర్మించాలంటే ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం పురపాలక సంఘం 11 వ సచివాలయం మరియు ప్రభుత్వ ఆసుపత్రి,ఆర్టీసీ బస్టాండ్ నందు పోలియో డ్రాప్స్ కార్యక్రమం ను మున్సిపల్ కమిషనర్ ప్రారంభించారు.పట్టణము నందు ఉన్న 0 - 5 సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారులకు పోలియో డ్రాప్స్ కచ్చితంగా వేయించా లని పట్టణ ప్రజలకు తెలియపరుస్తూ, అన్ని సచివాలయాలలో పోలియో కార్యక్రమం నిర్వహించామని ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రతి చిన్నారి తల్లి తండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మరియు ప్రభుత్వ వైద్యులు, పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.!



**ఉదయగిరి డిసెంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) :** ఉదయగిరి మండలం గుడినరవ గ్రామంలో ఎంపీటీసీ అంబటి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 53వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణాసంచా పేలుస్తూ కేక్ కట్ చేసి పంచి పెట్టారు డీజే ఏర్పాటు చేసి యువత నుత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి బిట్టు వన్ ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి మాజీ గుడినరవ సర్పంచ్ అంబటి సుబ్బారెడ్డి మాజీ ఎంపీటీసీ బాలిబోయిన శ్రీనివాసులు వైసిపి వీరాభిమాని నాయకుడు బాలిబోయిన చిన్న అంకయ్య ప్రభాకర్ వెంకటనారాయణ బాలి బోయిన నాని, మాల కొండయ్య, కైలాసకోట రాజా, గొల్లపల్లి ప్రవీణ్, నాగేళ్ల యోహాన్, నల్లిపోగు హాజరత్, వీరభద్రారెడ్డి, గ్రామస్తులు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# రాయచోటిలో ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు



**రాయచోటి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** రాయచోటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సిపి జాతీయ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి గారి 53వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహ్మాన్. రాష్ట్ర వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించి రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా సురక్షంగా ఉండాలని కలలుగని వారికోసం విద్యకు వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి రైతులకు కర్షకులకు కార్మికులకు ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి వచ్చిన రాష్ట్ర ప్రజలను అన్ని సంక్షేమ ఫలాలు అందించినా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు. మిగిలిన మూడు సంవత్సరాలు అభివృద్ధిని పరుగులు పెట్టించి 17 మెడికల్ కాలేజైలు. నాలుగు షిప్పింగ్ యాడ్లు. పది ఫిషింగ్ హార్బర్ సెంటర్లో తీసుకువచ్చి. ఏడు మెడికల్ కాలేజీలు పూర్తి చేసి. నాడు నేడు కింద బడుల రూప రేఖలను మార్చి. రైతులకు అన్ని విధాల అన్ని సందరాల్లో ఆదుకున్న నాయకుడు. ప్రతి కులానికి ప్రాధాన్యత కల్పించి రజకులకు. నాయి బ్రాహ్మణులకు. చేనేతలకు. మత్స్యకారులకు. ఆటో క్యాబ్ డ్రైవర్లకు. మహిళలకు 30 లక్షల ఇళ్ల పట్టాలి ఇచ్చి. డోక్రా రుణాలు మాఫీ చేసి. చేయూత ఆశ్ర అందించి తోపుడు బండ్ల వారికి సైతం చేయూతనిచ్చిన జగనన్న ప్రజా సంక్షేమ రథసారధి. పుట్టినరోజు సందర్భంగా మళ్లీ జగనన్న వచ్చి ఆంధ్ర రాష్ట్రాన్ని సుభిక్షంగా సురక్షంగా ఉంచాలని ఆ దేవదేవుని కోరుకుంటూ ఆయన పుట్టినరోజు వేడుకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన నాయకులు. పట్టణ అధ్యక్షుడు నవాజ్ భాష. మున్సిపల్ కౌన్సిలర్లు. సుగవాసి ఈశ్వర్ ప్రసాద్. సుగవాసి శ్యాం కుమార్. కొలిమి చాన్ భాష. నరసింహారెడ్డి. గౌస్ ఖాన్. వైయస్సార్ సిపి నాయకులు కొత్తిమీర ప్రసాద్. నవాజ్ భాష క్రిష్. ఖలీము ఉమ్మరు నవాజు. నియాజు. సాదక్. అమీర్ భాష. నరేష్. సురేష్. జూలు. పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత కు నిరుద్యోగ భృతి ఎప్పుడు?



**బద్వేల్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు ఎప్పుడు అమలు చేస్తారు అని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ లు తెలిపారు.ఆదివారం నాడు మైదుకూరు నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు.అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు. చదువు కున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారు అన్నారు.అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి 3000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్ లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిల్,ఉపాధ్యక్షులు గండి.సునీల్ పాల్గొన్నారు.

# సిఐటియు కాలనీ నందు పీపుల్స్ హెల్త్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం



**గుంతకల్లు డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని సిఐటియు కాలనీ నందు ఇప్పుడు హెల్త్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 300 మంది దాకా ఈ శిబిరాన్ని ఉపయోగించుకున్నారు.ఈ శిబిరంలో పాల్గొన్నటువంటి డాక్టర్లు కు ముఖ్య అతిథిగా ఎమ్మార్వో రమాదేవి చేతులు మీదుగా షీల్డ్ అందజేయడం జరిగింది.గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిడెంట్ జయవర్ధన్ రెడ్డి, చిన్న పిల్లల వైద్యులు కీర్తి కిరణ్ రెడ్డి మరియు ఆర్థోపెడిక్ డాక్టర్ ఏకే జిలాని,సివిల్ సర్జన్ శ్రీనివాస్ యాదవ్, స్త్రీ ల వైద్య నిపుణులు డాక్టర్ సుజాత, డాక్టర్ అలేఖ్య, కార్డియార్టిక్ ఫిజీషియన్ డాక్టర్ విక్రమ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మల్లికార్జున,స్మార్ట్ ల్యాబ్ విజయ రావు కి అందజేశారు. అదేవిధంగా పద్మావతి నర్సింగ్ స్టాఫ్ కు ధన్యవాదాలు తెలియ జేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి సేవలు చేయడం ఎంతో ప్రజలకు ఉపయోగకర మని తెలియజేస్తూ ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహించిన టువంటి హెల్త్ సొసైటీ నిర్వాహకులను డాక్టర్స్ మరియు తాసిల్దార్ ను అభినందించడం జరిగింది. ఇలాంటి శిబిరాలను తరచుగా జరుగుతూ ఉండాలని ఈ శిబిరాలకు మా వంతు సహా య సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని డాక్టర్స్ తెలియజే యడం జరిగింది.ఈ కార్యక్ర మంలో పీపుల్ హెల్త్ సొసైటీ నిర్వాహకులు సురేంద్ర బాబు మరియు బి శ్రీనివాసులు, మారుతి ప్రసాద్,సాకే నాగరాజు,రంగమ్మ,జ్యోతి, షబ్బీర్, షాషా, సూరి, చంద్ర శేఖర్ ఓబులేసు జాకీర్ , వై శ్రీనివాసులు సుగుణ పాల్గొన్నారు.

# జిన్నూరులో మంత్రి ఆనం, ఎమ్మెల్యే పితాని లకు ఘన స్వాగతం



**ప్రజా జ్యోతి,పోడూరు డిసెంబర్ 21 :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ లకు టిడిపి, జనసేన, బిజెపి, కూటమి నాయకులు ఆదివారం ఘనస్వాగతం పలికారు. జిన్నూరు శివాలయాన్ని సందర్శించి గ్రామానికి చెందిన పెన్మెత్స సత్తిరాజు ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు ఈ కార్యక్రమంలో పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నరాజు, జిన్నూరు సొసైటీ అధ్యక్షులు దేవళ్ల ప్రసాద్, పాలకొల్లు డిసి వైస్ చైర్మన్ మట్టపాటి సంఘం అధ్యక్షులు దేవల్ల శ్రీరామ కోటి మోహన్, ఆలయ చైర్మన్ ఆచంట సూర్య నారాయణమూర్తి, జిన్నూరు మాజీ సర్పంచి పాలవలస తులసిరావు, ఆలయ అర్చకులు శివ, పోడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చొప్పల శ్రీనివాస్, మాజీ వైస్ ప్రెసిడెంట్ యలకల శ్రీనివాస్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుబ్బల శ్రీరామ్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పోలియో చుక్కలు వేయిద్దాం.. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం



**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పోలియో చుక్కలు వేయిద్దాం. పోలియో రహిత సమాజాన్ని స్థాపిద్దాం అని ఎ.ఆర్ అదనపు ఎస్పీ రమణయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ సంక్షేమ అస్పత్రి లో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.ఆర్ అదనపు ఎస్పీ రమణయ్య మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయిద్దాం అని, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ శివరాముడు, అస్పత్రి వైద్యురాలు డా. రేష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# శక్తి యాప్ సేవలు వినియోగించుకుని పోలీసు భద్రత పొందండి

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు**

**శిల్పారామం సందర్శకులకు 'శక్తి' యాప్ గురించి అవగాహన**

**కల్పించిన రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్**



**డిసెంబర్ 21 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** 'శక్తి' యాప్ మహిళలు, బాలికల రక్షణకు ఆపద సమయంలో ఎంతగానో ఉపయోగపడుతుందనిరిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ పేర్కొన్నారు. 'శక్తి' యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యత గురించి ఆదివారం సాయంత్రం కడప నగర శివార్ల లోని శిల్పారామం సందర్శకులకు 'రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత. రక్షణ కొరకు అందుబాటులోకి తీసుకువచ్చిన 'శక్తి' యాప్ ఉపయోగం, సేవలు, నిక్షిప్తం, రిజిస్ట్రేషన్ గురించి జిల్లాలో ప్రతి మహిళ, బాలికలకు, విద్యార్థులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆపద సమయంలో మహిళలు బాలికల కు ఈ శక్తి యాప్ ఎంతగానో ఉపయోగ పడుతుందని ప్రతి మహిళ విద్యార్థులు బాలికలు సెల్ఫోన్లో ప్లే స్టోర్ నందు ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యక్తిగత వివరాలు ఫోన్ నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి సూచించారు. ఎస్.ఓ.ఎస్ బటన్, డయల్ 112 నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయగా పది నిమిషాల్లో మీ చెంతకు సంబంధిత పోలీస్ అధికారులు చేరుకొని మీ యొక్క సమస్యను ,ఆపదను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామని తెలిపారు. మహిళలు , చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల పై డయల్ 112, చైల్డ్ లైన్ 1098, గృహ హింస 181, మహిళ వేధింపులు 1091,సైబర్ టోల్ ఫ్రి 1930, సైబర్ మిత్ర, సంబంధిత పోలీసు వారికి తక్షణమే సంప్రదించి పోలీసు వారు అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ సుభాష్ చంద్రబోస్ సూచించారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**నిండు జీవితానికి రెండు చుక్కలు**

**రాష్ట్ర రవాణా,యువజన క్రీడల శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు**





**రాయచోటి, డిసెంబరు 21 ప్రజా జ్యోతి :** పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని..నిండు జీవితానికి రెండు చుక్కలు అని పిలుపు నిచ్చారు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ లో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి లో డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్య క్రమం లో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ0 పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిందనన్నారు. ఇప్పటికే పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు.జిల్లాలో 5 సం.రాల లోపు చిన్నారులు సుమారు 1,78,150 మంది కి పోలియో చుక్కలను వేసేందుకు 1615 పోలియో కేంద్రాలను,3230 బృందాలనుఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. జిల్లాలోని 788 హైరిస్క్ ప్రాంతాలలో ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని తెలిపారు. 54 మొబైల్ బృందాలుఇందుకోసంపనిచేస్తున్నాయన్నారు. ఒక్క చిన్నారి కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్ర స్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద లక్ష్యాన్ని చేరుకోవాలనన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ నెల 22,23 వ తేదీలలో రెండు రోజుల పాటు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని,ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేసే బాధ్యత వైద్య సిబ్బంది తోపాటు వారి చిన్నారులకు పోలియోచుక్కలను వేయించు కోవడం తల్లిదండ్రులు తమ బాధ్యత గా భావించాలన్నారు.

# హైరిస్క్ ఏరియా లో పర్యవేక్షించిన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న



**బద్వేల్ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్) :** వైయస్సార్ కడప జిల్లా బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని కొంగలవీడు సచివాలయం పరిధిలోని ఉత్పత్తి వారి పల్లె పల్స్ పోలియో బూత్ పరిధిలోని బొగ్గులు కాల్చుకొనుచున్న ఐ రిస్క్ గ్రూపు ఏరియాను సందర్శిచ్చిన కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ అమరావతి,డాక్టర్ ప్రసన్న వారు మాట్లాడుతూ ప్రతి పుట్టిన బిడ్డ నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలందరికీ కూడా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత దేశం గానూ,రాష్ట్రం గా తీర్చిదిద్దవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ ప్రోగ్రాంలో ఐరిస్క్ ఏరియాలలో గుర్తించి ప్రతి చైల్డ్ కు పోలియో చుక్కలు వేయవలెనని సిబ్బందిని ఆదేశించారు. అనంతము పోలియో చుక్కలు వేసిన పిల్లలకు ఎడమ చిటికెన వేలు మార్కింగ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్స్ పోలియో పరిశీలకులు డాక్టర్ ప్రవీణ్ తోటి గారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ జి రాజేష్ కుమార్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య ఆర్బిఎస్కె కోఆర్డినేటర్ నవీన్, మల్టీపర్పస్ హెల్త్ యాక్షన్స్ ఆఫీసర్ ఎం ఈ ప్రసాద్ పల్స్ పోలియో రూట్స్ సూపర్వైజర్స్ ఎం లక్ష్మీదేవి వి జనార్దన్ రావు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# (ఎన్ టి ఏ)నోబెల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రాయచోటి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోనే డైట్ కళాశాల నందు జరిగిన (ఎన్ టి ఏ) నోబెల్ టీచర్స్ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన నూతన కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి, కూటమి ప్రభుత్వంలో రాబోయే రోజులలో ఉపాధ్యాయులకు అన్ని విధాల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు మరిన్ని సంస్కరణలు తీసుకొచ్చి వారికి తగిన గౌరవాన్ని అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ టి ఏ కమిటీ సభ్యులు, జిల్లావ్యాప్తంగా పలువురు ఉపాధ్యాయులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వచ్చిన మంత్రివర్యులకు జిల్లా ఎన్ టి ఏ కమిటీ సభ్యులు మరియు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు.

# నియోజవర్గ పరిధిలోనీ పలు వివాహ కార్యక్రమాలలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న టీడీపీ యువ నాయకుడు కసినేని మహేంద్ర నాయుడు



**రాయచోటి డిసెంబర్ 21 ప్రజా జ్యోతి :** రాయచోటి మండల పరిధిలోని పలు వివాహ కార్యక్రమాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా మరియు క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ కో కన్వీనర్ కసినేని మహేంద్ర నాయుడు, రాయచోటి నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, రాయచోటి మండల ఐటిడిపి అధ్యక్షుడు రామ్మోహన్, గొర్లముదివేడు టిడిపి గ్రామ కన్వీనర్ రామచంద్ర,గాజుల ఖాదర్ భాష, బోనమల ఖాదర్ వలి, కసినేని వీరమల్లు నాయుడు, తెలుగు యువత కసినేని శ్రీ హరి నాయుడు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంబదూరు వైఎస్ఆర్ సర్కిల్ నందు ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు...



**కంబదూరు డిసెంబర్:21(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సర్కిల్ నందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జెడ్పిటిసి గుద్దిళ్ళ నాగరాజు, నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షుడు దాదు, టౌన్ కన్వీనర్ వడ్డే వెంకటప్ప, నియోజకవర్గం ఆర్టిఐ విభాగం అధ్యక్షుడు కిరణ్, జిల్లా బూత్ విభాగం కార్యదర్శి నీలి శంకరప్ప, భీమేష్, బొమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com